ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72124

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

సుగుణ మోటార్సుఅండ్ పంపులు
ఒకసంవత్సరంగ్యారంటీ * ఫోన్. 74808
SUGUNA
నకిలీలనుచూసి మోసపోకండి
ది సన్ యింజనీరింగు కంపెనీ
138 రాష్ట్రపతిరోడు, సికింద్రాబాదు-3

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

శ్రీ వెంకటేశ్వర జువెల్లరు
ప్రో: పిల్ల వెంకటేశులు అండ్ సన్సు
ప్రైస్సు అన్నిరకముల ముత్యములు
ఫోను 77487
జనరల్ బజార్ సికింద్రాబాదు.
గుప్త బిల్డింగ్స్ పై అంతస్తున సిద్దంబర్ బజార్ హైదరాబాదు.

113019

సంపుటి : 14 సంచిక 75 * సికిందరాబాద్ 20—12—1973 గురువారం * 4 పేజీలు : 14 పైసలు

దారిద్ర్యనిర్మూలన,స్వయంసమృద్ధికై 53వేలకోట్ల పెట్టుబడితో 5వ ప్రణాళిక

పార్లమెంటులో ముసాయిదా ప్రతిపాదన: ఐదున్నర శాతం సాలుసరి అభివృద్ధికై సంకల్పం

న్యూఢిల్లీ, డిసెంబరు 19 (పి.టి.ఐ)

దారిద్ర్య నిర్మూలన, స్వయం సమృద్ధి సాధన లక్ష్యాలుగా సాలీనా 5 పాయింట్ 5 శాతం అభివృద్ధిని సాధించ గలిగేట్లు 53,411 కోట్ల పెట్టుబడిని సూచించే ఐదవప్రణాళిక ముసాయిదాను నేడు పార్లమెంటుకు సమర్పించారు.

ఈ ఐదవ ప్రణాళిక వచ్చే ఏప్రిల్ 1 నుండి అమలులోనికి వస్తుంది.

1974–75 సంవత్సరం నుండి 1985–86 లోగా మొత్తం 12 సంవత్సరాల కాలంలో సాధించ తలపెట్టిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఈ ప్రణాళికను తయారు చేశారు.

మొత్తం ప్రణాళికా పెట్టుబడులలో ప్రభుత్వరంగంలో 87,250 కోట్లు పెట్టుబడిగానూ 13,161 కోట్లు ప్రైవేటురంగం పెట్టుబడిగానూ కేటాయించారు.

మొత్తం ప్రభుత్వరంగం పెట్టుబడులలో 19,577 కోట్లు కేంద్ర ప్రభుత్వ వ్యయంగానూ, 17,073కోట్లు వివిధ రాష్ట్రాల ప్రభుత్వాల వ్యయంగానూ, 6వందలకోట్లు కేంద్ర పాలిత ప్రాంతాలలో ప్రణాళికా వ్యయంగానూ కేటాయించారు.

వివిధ రాష్ట్రాలు మధ్య ప్రణాళికా వ్యయాన్ని విభజించడం వచ్చే ఫిబ్రవరి నెలలో జాతీయాభివృద్ధి మండలి సమావేశాలలో విస్తృతంగా జరుగుతుంది.

ఐదవ ప్రణాళిక పూర్తి అయేనాటికి అనగా 1978–79నాటికి ఆహార ధాన్యాల ఉత్పత్తి 114 మిలియన్ల టన్నులనుండి 140 మిలియన్ల టన్నులకూ, బొగ్గు ఉత్పత్తిని 79నుండి 135 మిలియన్లటన్నులకూ కర్మాగారాలలో ఉక్కు ఉత్పత్తిని 5 పాయింట్ 44 నుండి 9 పాయింట్ 4 మిలియనల టన్నులకూ, పెట్రోలియం ఉత్పత్తులను 21 పాయింట్ 5 నుండి 84 పాయింట్ 6 మిలియన్ల టన్నులకూ రసాయనిక ఎరువుల ఉత్పత్తిని 1 పాయింట్ 162 నుండి 4 మిలియన్ల టన్నులకూ, నూలు వస్త్రాల ఉత్పత్తిని 7 పాయింట్ 8 వేల నుండి 10 వేల మిలియన్ల మీటరకూ చక్కెర ఉత్పత్తిని 4 పాయింట్ 8 నుండి 6 పాయింట్ 7 మిలియన్ల టన్నులకూ, నిమెంటును 16 నుండి 26 మిలియన్ల టన్నులకూ పెంచాలని ఈ ప్రణాళిక సూచిస్తున్నది.

ఈ ఐదవ ప్రణాళికలో ప్రాథమిక విద్య, గ్రామీణ ఆరోగ్యాభివృద్ధి, పోషకాహారం, గ్రామాలకు రోడ్లు మంచినీటి సౌకర్యాలు, భూవసతి లేనివారికి ఇళ్ళస్థలాలు, మురికివాడల నిర్మూలన, గ్రామీణ విద్యుదీకరణలకై 2603 కోట్లు ఖర్చు చేస్తారు.

జనబాహుళ్యాన్ని అట్టడుగున ఉన్న 30శాతం ప్రజలకు అనగా 1972–74 నాటికి ఉండే 17 కోట్ల 30 లక్షల ప్రజలకు ఒక్కొక్క వ్యక్తికి నెలసరి వినియోగాన్ని 25 రూపాయల నుండి 29 రూపాయలకు పెంచాలనీ 1985–86 నాటికి 88 రూపాయలకూ పెంచాలనీ ఈ ప్రణాళిక సూచిస్తున్నది.

ఈ ప్రణాళికాకాలంలో 6850కోట్లమేరకు అదనపు వనరులను సేకరిస్తారు. ఈ మొత్తంలో 4300కోట్లు కేంద్రంద్వారానూ 2550కోట్లు వివిధ రాష్ట్రాలద్వారానూ సేకరిస్తారు.

రైల్వే తంతితపాలాశాఖలో ఇతర ప్రభుత్వరంగవ్యవస్థలలో రేట్లుహెచ్చింపు విధానంద్వారా కేంద్రం అదనపు వనరులు సేకరిస్తుంది.

సిటీబసువా విద్యుచ్ఛక్తిరేటు వ్యవసాయపన్నులు అధికం చేయడంద్వారా రాష్ట్రాలు అదనపు వనరులను సేకరించుకుంటాయి.

462 కోట్ల మేర అనుబంధ పద్దులకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 19 (పి.టి.ఐ)

ప్రభుత్వ ఖర్చు కింద 462 కోట్ల 60 లక్షల రూపాయల అనుబంధ పద్దులను లోక్‌సభ నేడు ఆమోదించింది. అయితే వివిధ శాఖలు కోరిన మొత్తాలకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానాలివ్వడానికి మంత్రులు సభలో లేకపోవడంతో పతిపక్ష సభ్యులు బాగా అసంతృప్తి చెందారు.

నేడు సభ వారు ఆమోదించినమొత్తంలో ఈ ఏడాదికి అనుబంధ పద్దుల కింద 234 కోట్ల 81 లక్షలు. 1971–72లో ప్రభుత్వం అదనంగా ఖర్చుచేసిన 177 కోట్ల 66 లక్షల రూపాయల పద్దులున్నాయి.

చర్చ సందర్భంలో సభ్యులు వేసిన ప్రశ్నలలో కొన్ని సమాధానాలుచెప్పజాలని వారనీ అయా మంత్రులకు నివేదిస్తానని ఆర్థికశాఖ సహాయమంత్రి శ్రీ కె. ఆర్. గణేశ్ అన్నారు.

వివిధ శాఖల నిధులను గురించి సభవారు చర్చిస్తున్నపుడు అయా శాఖల మంత్రులు లేదా వారి సహాయకులు విధిగా సభలో ఉండాలని సభాధ్యక్షుడు స్పీకరు ఉన్న శ్రీ కె.ఎస్.తివారీ దాలింగ్‌ఖన్నారు.

అయితే సభ్యుల ప్రశ్నలకు మంత్రులు సమాధానం ఇచ్చేవరకు పద్దులపై వోటింగును వాయిదావేయడానికి ఆయన నిరాకరించారు.

తన ప్రశ్నలకు సమాధానం రాకుండా తాను ఎలా వోటు చేయగలనని ఒక సభ్యుడు ప్రశ్నించగా మీరు "అందుకు వ్యతిరేకంగా వోటు చేయవచ్చుగదా"అని ఆయన అన్నారు.

ఫిబ్రవరి 28న ఒరిస్సాలో ఎన్నికలు

ఎన్నికల కమిషన్ నిర్ణయించిన సూచన

భువనేశ్వర్, డిసెంబర్ 19 (పి.టి.ఐ)

వచ్చే ఫిబ్రవరి 28న తేదీన ఒరిస్సా విధాన సభకు ఎన్నికలు జరపాలని ఎన్నికల కమిషన్ తాత్కాలికంగా నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

అగ్ని ప్రమాదంలో ముగ్గురి దుర్మరణం

విశాఖపట్టణం డిసెంబరు 19

విశాఖపట్టణం శివారయిన రామకోటి పేటలో జరిగిన అగ్నిప్రమాదంలో ఇద్దరు స్త్రీలు ఒక శిశువు కాలిపోయారు.

తీవ్రంగా ఒళ్ళు కాలిన ఒక స్త్రీని ఆస్పత్రిలో చేర్చారు. మొత్తం రెండు వందల ఇండ్లు వీనిలో అధిక భాగం పూరిపాకలు భస్మమై మూడు వందల ఏబది కుటుంబాలు నిరాశ్రయులయినాయి.

లోకోసిబ్బంది సమ్మెవల్ల ట్రెయిన్ సర్వీసులకు అంతరాయం

మరి కొన్ని ప్రాంతీయ సైనిక దళాలు ఢిల్లీ, లక్నోలకు తరలింపు

న్యూఢిల్లీ, డిసెంబర్ 19 (పి.టి.ఐ)

ఉత్తరమండలంలో లోకోసిబ్బందిసమ్మె ప్రారంభమైనప్పటి నుండి గడచిన నాలుగు రోజులకన్నా పరిస్థితి చివమించడంతో కూడిన మరి ఐదు ప్రాంతీయ సైనికదళ కంపెనీలను అత్యవసరమైన రైలును నడిపేందుకై పంపేశ పెట్టింది.

అంబలో రెండు కంపెనీలను ఢిల్లీ ప్రాంతంలో ఉంచుతారు. ఢిల్లీలో ఇప్పటికే ఒక దళం ఉన్నది. రెండు కంపెనీలను లక్నో అల్లాబాద్ ప్రాంతానికి, ఒక కంపెనీని మొగల్‌సరాయ్ మాధలింగ్‌యార్డుకు పంపుతున్నారు. లక్నో–అల్లాబాద్ ప్రాంతంలో 800 మందితో కూడిన ప్రాంతీయ సైనికదళం ఇప్పటికే ఉన్నది.

పయాణీకులు, సరుకులను తగినంత సంఖ్యలో నడిపినట్లు రైల్వేఅధికార ప్రతినిధి తెలిపారు. కాని కొత్త ఢిల్లీ రెండుసేవల్లో విరాంతగా ఏవోకొన్ని మెయిల్‌ఎక్స్‌ప్రెస్ రైళ్లు మినహా ప్రయాణీకుల రైళ్లు గుడ్స్ రైళ్లలో అధికభాగం రద్దయినవని తెలిసింది.

అఖిలభారత లోకోసిబ్బంది సంఘంఅధ్యక్షుడు శ్రీ జి.ఆర్. సభాపతి కేంద్రకార్మికమంత్రి శ్రీ కె.వి. రఘునాథరెడ్డి ఆహ్వానంపై చర్చలు జరిపేందుకు రేపుఢిల్లీకి వస్తున్నారు ప్రస్తుతపు సమ్మెసమాప్తం కాగలదని కార్మికమంత్రిత్వశాఖవర్గాలు ఆశాభావం ప్రకటించారు.

గత ఆగస్టులో లోకో సిబ్బంది సమ్మె సందర్భంలో అంగీకార సాధనలో కూడా శ్రీ రఘునాథరెడ్డి ముఖ్యపాత్ర నిర్వహించారు.

రైల్వేల మంత్రి శ్రీ ఎల్.ఎన్. మిశ్రా తమ డిమాండ్లను అమలు జరపకపోవడంవల్లనే "పూర్వపు పోరాటం కొనసాగింపుగానే ప్రస్తుతపు ఉద్యమం జరుగుతున్నది" అని శ్రీ సభాపతి మద్రాసులో వివరించారు.

ఆహ్వానం లేనిదే రైల్వేమంత్రిని కాని రైల్వేబోర్డు అధికారులను కాని కలుసుకొనే

(మిగతా 2వ పేజీలో

బల్లేరియానుండి ఇతోధికంగా ఎరువుల రవాణా

న్యూఢిల్లీ, డిసెంబర్ 19 (పి.టి.ఐ)

ఈ మాసాంతంనుండి ఇతోధికంగా బల్లేరియానుండి మనదేశానికి ఎరువులుసరఫరా అవుతాయి.

బల్లేరియా పార్లమెంటరీ పతినిధివర్గం నాయకుడు డాక్టర్ వ్లాడిమిర్ కొనెవ్ నేడు విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ, తమ దేశంలో బృహత్తరమయిన ఎరువుల కర్మాగారం ఉత్పత్తి పారంభం కావడంతో 1974 సంవత్సరారంభంనుండిఇతోధికంగా ఎరువులు సరఫరా కాగలవని వివరించారు.

ముజఫర్ అహమద్‌కు రాజ్యసభ జోహార్లు

న్యూఢిల్లీ, డిసెంబర్ 19 (పి.టి.ఐ)

మార్క్సిస్టు నాయకుడు శ్రీ ముజఫర్ అహమద్ మృతి పట్ల సంతాప సూచకంగా రాజ్యసభ నేడు మౌనాంజలి పటించింది.

శ్రీ ముజఫర్ అహమద్ మహా తరస్వాతంత్ర్యయోధుడు, అగ్రశ్రేణి కమ్యూనిస్టు నాయకుడు అని రాజ్యసభఅధ్యక్షుడు శ్రీ జి. ఎస్. పాఠక్ జోహార్లు అర్పించారు

22 న బెంగుళూర్ బంద్‌కు పిలుపు

బెంగుళూర్, డిసెంబర్ 19 (పి. టి. ఐ.)

ఈ నెల 22న బెంగుళూర్ బంద్‌ను అత్యంత జయప్రదంగా, శాంతియుతంగా జరపడానికి అన్ని సన్నాహాలు చేస్తున్నామని కన్నడ జెబహోశిగార్ నాయకుడు శ్రీ నాగరాజ్ నేడు ప్రకటించారు.

నిన్న శివసేన పిలుపుపై జరిగిన బొంబాయి బంద్‌కు పతి చర్యగా తామీ పిలుపు ఇచ్చినట్టు అయన వివరించారు.

లోకోసిబ్బందిసమ్మెను బలపరచవలదని ప్రధాని అభ్యర్థన

మార్క్సిస్టు సభ్యుని వాయిదా తీర్మానానికి లోక్‌సభలో అనుమతి నిరాకరణ

న్యూఢిల్లీ,డిసెంబర్19(పి.టి.ఐ)

సామాన్యప్రజానికానికివింతగానో ఇబ్బంది కలిగిస్తున్న లోకోసిబ్బంది సమ్మెను బలపరచ వలదని ప్రధాని ఇందిరాగాంధీ నేడు లోక్‌సభలో పతిపక్షాలకు విజ్ఞప్తి చేశారు.

లోకోసిబ్బంది సమ్మెపై వాయిదా తీర్మానాన్ని పతిపాదించడానికి అనుమతి కోరుతూ మార్క్సిస్టు సభ్యుడు శ్రీ సమర్ ముఖర్జీ అన్నమాటలను పురస్కరించుకొని ప్రధాని పైవిధంగావిజ్ఞప్తిచేశారు. ఈ సమ్మె విషయంలో ప్రధాని జోక్యం చేసుకొని పరిష్కారానికి తోడ్పడాలని ఆయన కోరారు.

వాయిదా తీర్మానానికి స్పీకర్ అనుమతి నిరాకరించారు. మార్క్సిస్టు పార్టీ సభ్యులు, కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ రామావతారశాస్త్రి మరి సమర్ ముఖర్జీ వాదాన్ని బలపరిచారు. 10 గంటల పని గురించి లోకోసిబ్బందితో రైల్వే బోర్డు కుదుర్చుకొన్న ఒప్పందాలను అమలు జరపాలని శ్రీ ముఖర్జీ అన్నారు.

ఈ విషయమై రైల్వేమంత్రి ఇదివరకే పకటన చేశారనీ ఒప్పందాలను అమలు జరపడానికి ఎప్పుడో కొంతకాలం పడుతుందనీ ప్రధాని వివరించారు

లోకోపనివారిని రద్దు చేయడం నిలుపుదల చేసి అరెస్టుచేసినవారిని వెనువెంట విడుదల చేయడం వల్ల సమ్మె దేశంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించగలదనీ, పతిపక్షపార్టీలు పనివారిని బలపరచవలసిఉన్నదని శ్రీ ఎన్.ఎమ్. జోషి అన్నారు.

లోకోసిబ్బంది నాయకులు ప్రధానిని కలుసుకోవడానికి సిద్ధంగా ఉన్నారనీ, అరసులద్వారా కవ్వించడానికి మారుగా సంప్రదింపులద్వారా పరిష్కారానికై రైల్వే మంత్రి మరోసారి యత్నించాలనీ అయన అన్నారు. పనివారిసమ్మెను అణచివేయడానికి మారుగా ప్రధాని ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాలని సమ్మెను నిషేధించడం, పనివారిని అరెస్టు చేయడం సమస్యకుపరిష్కారంకాదనీఆయనఅన్నారు

పరిస్థితి చివమించకుండా నివారించడానికై లోకో సిబ్బందితో రైల్వే మంత్రి వెంటనే చర్చలు జరిపాలని మార్క్సిస్టు సభ్యుడు శ్రీ జ్యోతిర్మయబసుసూచించారు.

పెట్రోల్ ట్రెయిన్ల రద్దు

కలకత్తా, డిసెంబర్ 19

హౌరా–బొంబాయి మెయిల్ హౌరా–మద్రాస్ మెయిల్ ట్రెయిను నేడు మామూలుగానే నడుస్తున్నాయని ఆగ్నేయ రైల్వే నేడొక పకటనలో పేర్కొన్నది.

సిబ్బంది అందోళన కారణంగా పెట్రోలు ట్రెయినును రద్దు చేసినట్టు కూడా ఆ పకటనలో పేర్కొన్నారు.

ఉస్మానియాఇంజనీరింగ్ కాలేజి విద్యార్థి అరెస్టు

హైదరాబాద్, డిసెంబర్ 19 (పి.టి.ఐ)

గత శనివారంనాడు యూనివర్సిటీ ఆవరణలో ఒక విద్యార్థికి కత్తిపోట్లు, మరి కొందరు విద్యార్థులకు గాయాలు తగిలిన సంఘటన సందర్భంగా పోలీసులు నేడు సాయం తం శ్రీఆనందరావు అనే ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థిని అరెస్టుచేశారు.

యూనివర్సిటి సంఘటన సందర్భంగా పోలీసులు ఇప్పటివరకు ముగ్గురిని అరెస్టు చేసారు ఇదివరకు శ్రీ ఎ. సీనగుప్త, శ్రీ పవిత్రకుమార్ అనే ఇద్దరువిద్యార్థులను అరెస్టు చేశారు. ఒక విద్యార్థిని కత్తితో పొడిచిన సంఘటనకు సంబంధంలేని మరి కొందరిని అరెస్టు చేయడానికి పయత్నాలు జరుగుతున్నాయని, యూనివర్సిటిలో పరిస్థితి ఇప్పుడు పశాంతంగా ఉందని పోలీసు శాఖ పతినిధి చెప్పారు.

ఖమ్మంజిల్లాలో ఇద్దరి హత్య

హైదరాబాద్, డిసెంబర్ 19

ఖమ్మం జిల్లా కస్తూరినగర్‌లో తివమలు లచ్చిరామ్ సోమియా అనే ఇద్దరు వరికి కత్తిపోటు. నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

శిసు బడాయి వసూళ్లపై ముఖ్యమంత్రి దృఢవైఖరి

విజయవాడ, డిసెంబరు 19 (పి.టి.ఐ)

పభుత్వానికి చెల్లించవలసిన శిసు బడాయిలను ప్రజలు చెల్లించకపోతే అభివృద్ధి పాజెక్టులను పూర్తి చేయడానికి నిధులు లభించవని ముఖ్యమంత్రి శ్రీజలగం వెంగళరావు నేడు ఇక్కడ జిల్లాపరిషత్సభ్యులు పంచాయితీ సమితి అధ్యక్షులు, ఇతర అనధికార, అధికార ప్రముఖులుపాల్గొన్న ఒక సమావేశంలో అన్నారు.

శిసుబడాయిల వసూళ్ళను నిలుపుదల చేయవలసిందిగా కొందరు సభ్యులు చేసిన అభ్యర్థనను పురస్కరించుకొని శ్రీ వెంగళరావు పై విధంగా అన్నారు.

ఒక్క కృష్ణాజిల్లాలోనే 10కోట్ల రూపాయల బకాయిలు వసూలుకావలసి ఉందన్న

(మిగతా 2వ పేజీలో)

ప్రత్యేకరాష్ట్రోద్యమంలో నష్టపడినవారికి ఆరిక సహాయానికి ప్రభుత్వం పరిశీలన

విజయవాడ, డిసెంబర్ 19 (పి.టి.ఐ)

ప్రత్యేకతెలంగాణా, ప్రత్యేకాంధ్ర ఉద్యమాలలో నష్టపడినవారి కుటుంబాలకు ఆర్థికసహాయంచేసే అవకాశాలను పభుత్వం పరిశీలిస్తుందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు ఇక్కడ జిల్లాపరిషత్ సభ్యులు పంచాయితీసమితి అధ్యక్షుల సమావేశంలో ప్రకటించారు.

ఇటీవల పేర్పాటుఉద్యమంలో కొందరు విద్యార్థులపై దాఖలైన క్రిమినల్ కేసులను గురించి కూడా పభుత్వం త్వరలో ఒక నిర్ణయం తీసుకొంటుందని అయన తెలియజేసారు.

విద్యార్థులపై కేసులనుఉపసంహరించాలని శ్రీవసంతనాగేశ్వరరావు శ్రీపాలంగునెంకటేశ్వరరావు ముఖ్యమంత్రికి విజ్ఞపిచేసారు.

షడ్యాత్ర పథకం అమలుకు చర్యలు

ప్రభుత్వ తక్షణ కర్తవ్యంపై విజయవాడలో ముఖ్యమంత్రి వెంగళరావు ప్రకటన

విజయవాడ, డిసెంబర్ 19 (పి.టి.ఐ)

షడ్యాత్ర పథకం అమలుకు చర్యలు గైకొనడమే పభుత్వ తక్షణ కార్యక్రమం మని ముఖ్యమంత్రి వెంగళరావు నేటి ఉదయం ఇక్కడ పెస్కిళ్లలో పసంగించారు చెప్పారు.

రాజ్యాంగ సవరణ బిలును లోక్‌సభ ఆమోదించినదనీ, ఇక షడ్యాత్ర పథకాన్ని విజయవంతంగా అమలు పరచడంలో శాసన సభ్యులు, పజలు, పతికలూ సహకరించాలని అయన విజ్ఞపి చేసారు.

పభుత్వం తన దృష్టి కేంద్రీకరించి మరోపని చూసుకోవడం లేదు కార్యక్రమమని అయన చెప్పారు చూసుకోవడం లేదు తన పని తాను కానీ పరోక్ష సంబంధించినవి కానీ. కాంగ్రెస్ పజాకీయలో అధిక అంశమనీ, అందువల్ల ఆశ్చర్యకరం అనులలో అమలు తోడ్పడడం పతి పయత్నం, పధానంగా కాంగ్రెస్ బలం పెంచి అని అయన చెప్పారు.

పత్రికలు తెలంగాణ, ఆంధ్ర ఉద్యమాల మధ్య జరుగుతున్న పజాకీయలో ఇతరరాష్ట్రాలు అభివృద్ధి సాధించాయి మన రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడ్డాయని అయన చెప్పారు అందువల్ల రాష్ట్రంలో ఉద్యోగ సమస్యలను పధానంగా కార్మిక నిరుద్యోగ సమస్యల పరిష్కారం

(మిగతా 2వ పేజీలో)

COLLEGE OF TECHNOLOGY & ENGINEERING
మెట్రో జంక్షన్, డాబా గార్డెన్సు, విశాఖపట్నం * 110, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్
ప్రభుత్వంచే గుర్తించబడిన.
ఈ దిగువ కోర్సులకు/ఉద్యోగస్తులకు/నిరుద్యోగులకు, పోస్టుద్వారా స్వయముగా/కళాశాల పొందుటకు ప్రవేశములకలవు. అప్లికేషన్ ఫారములోసహా ప్రాస్పెక్టసు ఖరీదు రు.2. M. O. ద్వారా రు.2-50.
1. A. M. I. E. — స్టూడెంటుషిప్, సెక్షన్ 'A', & 'B'
2. A.M.I.E.T.E (ఎలక్ట్రానిక్స్):— స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B'
3. A.M.Ae.S I. (ఏరోనాటికల్):— పార్టు I, II, & III
4. A.M.I.I.Chem.E. (కెమికల్) :— స్టూడెంట్‌షిప్, పార్టు I & II
5. I.E.R.E. (ఎలక్ట్రానిక్స్ మరియు రేడియో ఇంజినీరింగ్) (U. K.)
ఈ పైకోర్సులన్నీ B. E. డిగ్రీకి సమానము.
6. A.M.I.A.E. (ఆటోమొబైల్):— స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B
7. L.C.E., L.M.E., L.E.E. & L.E.C.E.:— (ఎన్‌ట్రన్స్ & ఫైనల్)
8. A.M.I.M.I. (మోటార్):— పార్టు 'A' 'B' & 'C'
9. Refrigeration & Airconditioning (పూర్తిగా ప్రాక్టికల్స్‌తో)
ప్రవేశ అర్హత:— మెట్రిక్, ఇంటర్‌మీడియట్, బి.యస్.సి., ఇంజినీరింగ్ డిప్లొమా, మెట్రిక్ కానివారు 8,9 కోర్సులకు అర్హులు.
సౌకర్యములు:— లైబ్రరీ, లేబరటరీ, ప్రాక్టికల్ ట్రైనింగ్ మరియు హాస్టల్‌వసతి, కాలేజీలకు, పరిశ్రమలకు ప్లాంట్లు సిబ్బందికి.
ఆఫీసు వేళలు :— 8 A M TO 1 P. M. & 5 P. M. TO 8 P. M.
Y. S. RAO, B.Sc. (Engg). F.I.E., A.F.I.I. సూపరింటెండెంట్ ఇంజినీర్ (Retd.) (ప్రిన్సిపాల్)(విశాఖపట్నం) *
B. N. REDDY, B.E., M.I.E. చీఫ్ ఇంజినీర్ (Retd.) (ప్రిన్సిపాల్)సికింద్రాబాద్

DON'T WORRY
if you have selected a wrong College
Still it is not too late. Choosing a good College means saving Time & Money.
The strength and the unique result of our College year after year bear ample testimony to the excellence of our training and the individual attention we pay to the students.
Ours is the biggest, the oldest and well disciplined College in the whole of A.P. having our own Electronics, Radio, Telecommunication & Automobile Laboratory. Our College is the only approved Examination Centre and also recognised and affiliated in the whole of A.P. to the Institution of Automotive Engineers & The Institute of Motor Industry (India). Classes are conducted by highly qualified and well experienced staff members. Students from all over India and abroad are on rolls.
ADMISSIONS-ON-FOR-FEW SEATS
(CLASSES STARTING FROM DEC. 26, 1973) FOR
GOVT. OF INDIA & A.P STATE—RECOGNISED-DIPLOMAS & DEGREES.
Employed & Unemployed Boys & Girls. Personal & by Post
ADMISSIONS ARE GOING ON FOR LIMITED SEATS FOR THE FOLLOWING COURSES:—
1. GRADUATESHIP (B.E.):— A.M.I.E. (India) Studentship Sec 'A' & Sec 'B' Civil. Mechanical Electrical, Mining, Metallurgical, Electronics, Communication & Chemical Engineering.
2. GRADUATESHIP (B.E.):— ELECTRONICS & TELE-COMMUNICATION (A.M.I.E.T.E.) Studentship Sec. 'A' & Sec. 'B' (The students of this College can appear in Sec 'A' and College is having its own up-to-date Laboratory for practicals with all modern equipments)
3. GRADUATESHIP (B.E.):— AERONAUTICAL ENGINEERING (India) Part I, II & III
4. GRADUATESHIP (B.E.):— ELECTRONICS & RADIO ENGINEERING (U.K.) I.E.R.E
5. GRADUATESHIP (B.E.)— CHEMICAL ENGINEERING (A.M.I.I. CHEM E.) Studentship Sec 'A' & Sec. 'B'
6. GRADUATESHIP (B.E.)— METAL ENGINEERING Part I & II.
All above courses are Recognised by the Govt. of India, A.P & U.P.S.C as equivalent to Indian University Engineering Degrees B.E or B.Tech.
7. GRADUATESHIP:— AUTOMOBILE (A.M.I.A.E.) India Studentship Sec 'A' & 'B'
8. AMIMI (India):—Diploma Standard in Automobile Engineering Part 'A' 'B' & 'C' (For courses 7 & 8, this College in the whole of Andhra Pradesh is the only approved examination centre and is having its own Laboratory for practicals. The College of Engineers offers you an unique opportunity with ample facilities for practical training on Petrol/Diesel Vehicles. Elaborate facilities for Practicals include modern Machine Tools such as Lathes Drilling Machines and Painting, Fabrication, Arc Gas Welding facilities).
9. A.P. STATE BOARD OF TECHNICAL EDUCATION DIPLOMAS:— LCE, LME, LEE & LCRE (Civil, Mech. Elect. & Communication & Radio Diplomas.)
10. GOVT. OF INDIA EXAMINATIONS:— RADIO OFFICERS COURSE
11. CITY & GUILDS (LONDON):—Electrical (Equ. to LEE) RADIO & T.V.
12. GOVT. OF A.P. DIPLOMAS: Civil, Electrical & Mechanical
13. DIPLOMA IN AIR-CONDITIONING. 14. DIPLOMA IN REFRIGERATION.
15. DRAUGHTSMANSHIP:— Civil & Mechanical
16. GOVT OF A.P.:— AGRICULTURAL ENGINEERING
ADMISSION QUALIFICATIONS:—
Matric or SSC or PUC or B.Sc. or Diploma holders with any subjects.
NON MATRIC OR FAILED SSC:— failed SSC or 8th Class passed students can join in Radio Officer's Course. AMIMI (India) Diploma in Air-Conditioning Refrigeration & Draughtsmanship Civil & Mechanical.
FACILITIES AVAILABLE:—
1. Workshop Training under qualified Engineering according to By-laws.
2. Studentship will be arranged in all cases if desired.
3. Rotational Shift candidates can join according to their shifts.
4. Full Technical Library & Laboratory.
5. Hostel for outsiders
6. Scholarships to Scheduled Caste and Girl Students.
7. Postal students are given facilities to attend our Workshop during vacations.
8. Ample opportunities given for Sports
SEATS LIMITED IN EVERY COURSE
Office Hours: 8-00 a.m. to 2-00 p.m. & 4.00 p.m to 8-00 p.m Sunday 9.00 a.m to 1.00 p.m
STUDENTS FROM ALL OVER INDIA & ABROAD ARE ON ROLLS
Detailed Prospectus with Admission Form Rs 4.00 Cash or Rs. 5-00 by M.O
ONE OF THE OLDEST & BIGGEST COLLEGE IN INDIA WITH MAXIMUM RESULT TO ITS CREDIT
NOTE: We regret to announce that in other courses the seats are filled up and no further admissions are entertained Only few seats are left in the above mentioned courses. Students are advised to contact immediately.
Those students who have been already admitted are advised to collect their identification cards as without these cards they will not be allowed to attend the classes.
THE COLLEGE OF ENGINEERS
RECOGNISED & AFFILIATED TO
The Institution of Automobile Engineers (India), The Institute of Motor Industry (India).
CHIKKADPALLI, HYDERABAD-500020 (A.P.)
WIPEN CHANDER
AMICE (USA) MIMI MIBM (I), CGIA (UK), MIAE (India), Officer-in-charge

పంచాంగం

గురువారం, డిసెంబరు 20

స్వస్తిశ్రీ శాంధ్రమాన ప్రమాది నామ సంవత్సర మార్గశిర కృష్ణ, ఏకాదశి. ఉదయం గం. 11-50 ని॥ల వరకు. తదుపరి ద్వాదశి. స్వాతి సాయంత్రం గం. 6.18 ని॥ల వరకు. తర్వాత విశాఖనక్షత్రం రాత్రి గం. 12-22 ని॥ల నుండి గం. 2.10 ని॥ల వరకు.

ఉదయము ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, క్రీడారంగ సంబంధ విషయములకు శుభము.

మధ్యాహ్న సాయం సమయములు ఏకొత్త ప్రయత్నములకు శుభముకాదు. క్రీడారంగ సంబంధ విషయములూ, వ్యాపారపు ఒప్పందములు ఐపారంగ సభలు శుభఫలితాలనీయజాలవు.

వ్యాపారరంగం:- వేడి, బంగారములు సాధులు, షేర్లు యథాతథముగా నుండును. మానిలు, మానెలింజలు, ధర హెచ్చును. ప్రత్తి, జనపనార, ధర తగ్గును.

ఆంధ్ర భూమి

గురువారం. 20 డిసెంబర్, 1978

ఘాతకుల రాక్షసత్వం

పాలస్తీనా కమాండోలు అనే పేరిట వ్యవహరించే పిశాచ గణాలు తరచుగా జరిపే ఘోర కృత్యాలు ప్రపంచానికి ఈ పాటికి అలవాటైనాయి - నిరంతరం అమాయకుల్ని హత్యలు చేస్తూండటం వాళ్లకు పరిపాటి:. లాంఛన ప్రాయంగా దిగ్భ్రాంతి ప్రకటించి అంతటితో చేతులు దులిపేసుకోవడం ప్రపంచ రాజ్యాధినేతలకూ, అంతర్జాతీయ శాంతి సంరక్షణ సంస్థలకూ అంతకంటె పరిపాటి:— కడచిన సోమవారంనాడు రోమ్ విమానాశ్రయంలో ఒక జట్టు పాలస్తీనా కమాండోలు జరిపిన ఘోరకలిలో సుమారు 40మంది మరణించారు:— కమాండోలు వాళ్లను సజీవదహనం చేసారు. లెక్క సరిగా తెలియని మరి కొందరు తీవ్రంగాగాయపడ్డారు:— వెనుకటి సంఘటనలకంటె మొన్నటిదానిలో అంత ఎక్కువ మంది చనిపోవడం ఒక్కటే సంఘటన ప్రత్యేకత:— మరతుపాకులతో విమానాశ్రయంలోకి ప్రవేశించి కాల్పులు జరుపుతూ పాసింజర్ల హాలునుండి, విమానాలు ఉండేచోటుకు వెళ్లి అక్కడ ఒక విమానం మీద అగ్ని బాంబు విసిరారు:— అందులో కూర్చున్న సుమారు 30 మంది నిలువునా దహనమై చచ్చారు:— వాళ్లందరూ నానా దేశాలవారు:— అరబ్-ఇజ్రాయిల్ తగాదాలతో స్వప్నంలో కూడా ఎలాంటి సంబంధమూ లేనివారు:- అలాంటి అమాయకుల్ని కమాండో రాక్షసులు నిష్కారణంగా చంపేసారు:- ఆ తర్వాత అక్కడేఉన్న ఒక విమానంలో ప్రవేశించి దాని చోదకుల్ని తుపాకితో భయపెట్టి దాన్ని మొదట ఏథెన్స్ నగరం తీసుకువెళ్లారు:- అక్కడ నుండి చివరకు కువైట్ చేరుకున్నారు:— అలాంటి రక్కసులను వర్ణించడానికిగాని, వాళ్ల చర్యను ఖండించడానికిగాని ఏ భాషలోనైనా సరైన పదాలు ఎలా దొరుకుతాయి ? అంత శ్రమపడి విశేషణాలనివెతకడం కూడా దండగ - ఖండించి ప్రయోజనమేమిటి ? మానవ చరిత్రలో మహానాగరిక శిఖరాన్నందుకున్న శతాబ్దమని చెప్పే ఇరవయ్యో శతాబ్దంలో చరిత్రలో కనీవినీఎరగనిరాక్షస కృత్యాలకు నేటి మానవుడు పాల్పడుతున్నాడు:- హింస, రక్తపాతం నిత్య కృత్యాలుగా తయారైనాయి:- అంచేత ఘోర విషాదాలకూ, మాతుక కృత్యాలకూ అనుస్పందించే శక్తికూడా నేటి ప్రపంచం కోలుపోయింది:. మానవాళి సామూహిక అంతర్మాత కొడిగట్టి పోయింది:- నేటి మానవ నాగరికత రక్త సిక్తమైనది:- రోమ్ నగరం సంఘటనలాంటిది జరిగిన ప్రతి సారీ పెద్దలందరూ ఓ విచార ప్రకటన పారేసి ఘోరం జరిగి పోయిందని ఓ సారి నిట్టూర్చి ఆ తర్వాత వేరే పని చూసుకొంటున్నారు:-

అంతకంటె వాళ్లు చేసేదే ముంది ? ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్‌గారు యథాప్రకారం దిగ్భ్రాంతి ప్రకటించారు:- ఐతేపాలస్తీనాకమాండోల పేరుకూడా ఎత్తకండా జాగ్రత పడ్డారు:- అరబ్‌రాజ్యాలు తమ వంతు సానుభూతి ప్రకటించాయి:— చరిత్రలో ఇదివరకెన్నడూ ఇంత తక్కువమంది రాక్షసుల బృందం ఇంత భారీ పైశాచిక కృత్యాలను ఎన్నడూ జరపలేదు:. వాళ్ల ఘోరకృత్యాలను మరపింపజేసే మరో ఘోరాన్ని గమనించాలి - వాళ్లు ఇంత విశృంఖలంగా విహరిస్తున్నా నాగరిక దేశాలు అనబడే వాటి ప్రభుత్వాలకు వేటికీ వీమ కుట్టినట్టుకూడా లేదు:. తమకు సంబంధం లేదన్నట్టు ప్రేక్షకులవలె చూస్తున్నాయి:- అరబ్ జాతీయతా వాదంపేరిట పాలస్తీనా గెరిల్లాలు మానవత్వానికే తిలోదకాలిచ్చి నేటి నాగరికతను నిలువునా దహనం చేస్తున్నారు:- అలనాటి చంఘీజ్ ఖాన్ క్రూరత్వాన్ని మరపింపజేస్తున్నారు:- నాగరిక ప్రపంచం గుడ్లప్పగించి చూస్తున్నది:—

అరబ్‌దేశాల సహాయ సహకారాలతో పాలస్తీనాకమాండోలు అనేసంస్థ వెలిసింది:- క్రమంగా వర్ధిల్లింది:— అరబ్ దేశాలలో బోలెడన్ని చమురు గనులు ఉన్నాయిగాని, ప్రజాస్వామికం మాత్రం మచ్చుకైనా లేదు:- అవన్నీ ఇంచుమించు నిరంకుశ రాజ్యాలు:- అక్కడ మానవ ప్రాణం అంటే లేశమంతవిలువ లేదు:- అలాంటి వాతావరణంలో ఉద్భవించిన కమాండోలు ఇజ్రాయిల్‌పట్ల తమ శత్రుత్వాన్ని మొత్తం ప్రపంచంపట్ల శత్రుత్వంగా మార్చుకున్నారు:- మొన్నటి రోమ్ ఘోరకలి ఎందుకు జరిపినట్లు? ఇజ్రాయిల్ అరబ్ రాజ్యాలమధ్య సంధి కుదర్చడానికి వచ్చే శుక్రవారం ఒక శాంతి మహాసభ ప్రారంభమవుతుంది:- దాన్ని విఫలం చేయడానికి కమాండోలు భీష్మించారు:- వాళ్ల ఏకైక ధ్యేయం ఇజ్రాయిల్ అనే రాజ్యాన్ని ప్రపంచపటంనుండి తుడిచి వేయడం:- అదెన్నటికి సాధ్యంకాదు:- కాబట్టి వీళ్లు ఇలాగే ద్వేషాగ్నితో కుమిలిపోతూ ఘోర కృత్యాలు చేస్తూ ఉంటారు:- ఈ సమస్య ఎలా పరిష్కారమవుతుందో ఎవరికీ అంతు చిక్కడంలేదు:-

రాష్ట్ర ప్రభుత్వాలపై వచ్చే ఫిర్యాదుల దర్యాప్తునకు కేంద్రానికి అధికారం

హోంశాఖసహాయమంత్రి మీర్ధా ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 19 (పి.టి.ఐ)

రాష్ట్ర ప్రభుత్వాలు లేక ముఖ్యమంత్రులపై వచ్చే ఆరోపణలను దర్యాప్తు చేయడానికి అవసరమని అనుకునే పక్షంలో కమిషన్‌ను వేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి కలదని నేడు లోకసభలో హోంశాఖ సహాయ మంత్రి రామ్‌నివాస్ మిర్ధా ధృవీకరించారు.

ఈ విధంగా దర్యాప్తు చేయజూసడం రాష్ట్రాల స్వపరిపాలనా ప్రతిపత్తికి భిన్నం కాదోదని వినాయ్ వేసిన ప్రశ్నకు ఇచ్చిన సమాధానంలో ఆయన తెలిపారు.

ఎం. జి. రామచంద్రన్ కల్యాణ సుందరన్ వేసిన ఆరోపణలను పురస్కరించుకొని తమిళనాడు ముఖ్యమంత్రి నుండి కొన్ని వివరణలను కోరుతూ కేంద్ర ప్రభుత్వం ఈ నెల 18న లేఖ వ్రాసినదని ఆ లేఖకు సమాధానం అందవలసి ఉన్నదని కాదన్‌పల్లికి మిర్ధా సమాధాన మిచ్చారు

ఈ ఆరోపణల విషయమై తమిళనాడు ముఖ్యమంత్రి ఇంతకు కీతం వ్రాసినలేఖలలోని అంశాలను వెల్లడించడానికి రామ్ నివాస్‌మిర్ధా నిరాకరించారు.

తమిళనాడు ముఖ్యమంత్రి రాము ఇచ్చిన సమాధానాన్ని విధానసభకు అందజేసినప్పుడు కేంద్ర ప్రభుత్వం తమకు అందజేసిన మెమొరాండాన్ని దానిపై నడచిన ఉత్తర ప్రత్యుత్తరాలను పార్లమెంటు ముందు ఎందుకు ఉంచకూడదని జగన్నాథ రావు (కాం) ప్రశ్నించారు. ముఖ్యమంత్రులపై వచ్చే ఫిర్యాదులనుకానీ మెమొరాండాలను కాని పబ్లిక్ చేయడం కేంద్రం విధానం కాదని ఈ దశలో తమిళనాడు ముఖ్యమంత్రిపై అందిన మెమొరాండానికి పబ్లిసిటీ ఇవ్వదలచరదంలేదని హోంవ్యవహారాల సహాయమంత్రి తెలిపారు.

కాంగ్రెస్‌పట్ల దేశంలో తీవ్ర వ్యతిరేకత

ఇటీవలి ఉపఎన్నికల ఫలితాలపై అద్వాని వ్యాఖ్య

హైదరాబాద్, డిసెంబర్ 19 (పి.టి.ఐ)

ఇటీవల వివిధ రాష్ట్రాల విధాన సభలకు జరిగిన ఉప ఎన్నికల ఫలితాల నుండి అర్థంచేసుకోగలమల్లా "కాంగ్రెస్ పట్ల వ్యతిరేకత బలవత్తరంగా ఉన్నదే"నేదేనని జనసంఘ్ నాయకుడు అద్వాని అన్నారు.

రాష్ట్రంలో నాలుగు రోజులపాటు పర్యటించే నిమిత్తం నిన్న ఉదయం ఇక్కడకు వచ్చిన అనంతరం జారీ చేసిన పత్రికా ప్రకటనలో ఆయన పైవిధంగా పేర్కొన్నారు.

రక్తం అక్రమ ఎగుమతి నిరోధానికి చర్యలు

న్యూఢిల్లీ, డిసెంబరు 19 (పి.టి.ఐ)

మన దేశం నుండి విదేశాలకు రక్తం దొంగదాటుగా ఎగుమతి చేయడానికి ప్రభుత్వం సకల చర్యలు గైకొంటుందని ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కరణ్‌సింగ్ నిన్న లోకసభలో హామీ ఇచ్చారు.

రక్తాన్ని అమెరికాకు అక్రమంగా ఎగుమతిచేయడాన్నినిరోధించడానికి ప్రభుత్వం ఎటి చర్యలు గైకొంటున్నదని మధుదండావతే (సో) అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన పైవిధంగా చెప్పారు.

రక్తాన్ని ఎగుమతి చేస్తున్న మండలకంపెనీలపై చర్య గైకొనాలని శ్రీ మధు లిమయే కోరారు.

ముఖ్యమంత్రిద్వయ వైఖరి

(1వ పేజీ తరువాయి)

విషయాన్ని ఆయన వారికి గుర్తుచేసారు.

జిల్లా పరిషత్తుల నాయకులూ, పంచాయతీ సమితుల అధ్యక్షులూ, పంచాయతీరాజ్ వ్యవస్థ విజయానికి కృషి చేయాలని ముఖ్యమంత్రి ఉద్బోధించారు.

వచ్చే మార్చి నెల వరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉంటుందని, ఓవర్‌డ్రాఫ్టు తీసుకొనడం ఇదివరకే మొదలైందనీ అవసరమైన నిధుల కోసం అదనపు పన్నులు విధించకతప్పదనీ ఆయన స్పష్టం చేసారు

అరవ ఆర్థిక కమిషన్ సిఫార్సులవల్ల రాష్ట్రానికు లాభం చేకూరుతున్నందుకు ఆయన హర్షం వ్యక్తంచేశారు.

అరుసూత్రాల పథకం కింద పెంచబడిన ప్రాంతాలను అభివృద్ధి పరచడానికి ప్రధానమంత్రి ప్రత్యేక నిధుల్ని బాగానం చేసారని ఆయన పెర్కొనాడు.

అనవసరమైన వివాదాలతో కాలం వృధాచేయకపద్దని కాంగ్రెస్ జాతులను ముఖ్యమంత్రి ఉద్బోధించారు.

నాగార్జున సాగర్, శ్రీశైలం లాంటి ప్రాజెక్టుల్ని త్వరగా పూర్తి చేయడానికి కృషిచేస్తామని ముఖ్యమం తిహామీఇచ్చారు.

కాలాని స్మృతిచిహ్నం

ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం ముమ్మరంగా ఉన్న రోజులలో మరణించిన కాళాని వెంకటరత్నానికి స్మృతిచిహ్నం వెంకట్రాలు లని ప్రభుత్వం సహాయంచేస్తుందనీ ఆయన హామీ ఇచ్చారు.

ధరల పెరుగుదల వ్యతిరేకోద్యమం తానూ, ఆహార సమస్యకు సంబంధించిన ఆందోళనలోనూ తమ కార్యక్రమాలపై పెద్దనిశేసులను ఉపసంహరించాలనికోరుతూ పట్టణ కమ్యూనిస్టు పార్టీ శాఖ ముఖ్యమంత్రికి నేడు ఒక విజ్ఞాపన పత్రం సమర్పించింది.

ఉక్కు తయారీకి కొత్త పద్ధతి

వారణాసి, డిసెంబర్ 19 (పి.టి.ఐ)

ఫ్లాన్డ్‌వర్నేస్ (కొలిమి) కాని బాగాపేడి నిబ్బే బొగ్గుకాని అవసరం లేకుండానే ఉక్కు తయారు చేయడానికి కొత్తపద్ధతిని అగస్టాయి లోహ శాస్త్రవేత్త డాక్టర్ వి. ఎల్. అల్తేకర్ నేడు ప్రకటించారు.

భారత రైల్వేలకు 60కోట్ల రుణం

న్యూఢిల్లీ, డిసెంబర్ 19 (పి.టి.ఐ)

భారత రైల్వేల ఆధునికీకరణ కార్యక్రమానికి తోడ్పడే నిమిత్తం ప్రపంచ బ్యాంకు అనుబంధసంస్థ అయిన అంతర్జాతీయ అభివృద్ధిసంఘం 8 కోట్ల డాలర్ల (60 కోట్ల రూపాయలు) రుణాన్ని ప్రకటించినది.

భారత రైల్వేల ఆధునికీకరణ కార్యక్రమాన్ని అనుసరించి అవిరితో నడచే లైనింజన్లస్థానే డీసెల్, ఎలక్ట్రిక్ లైనింజన్లను ప్రవేశపెట్టుతారు.

వాగన్ల ఉత్పత్తినిపెంచి రైల్వే రవాణా శక్తిని హెచ్చించుతారు. రైలు మార్గాలను విస్తరించుతారు. ఈ రుణాన్ని కలుపుకొని ఇప్పటివరకు ఈ సంస్థ మన రైల్వేలకు 78కోట్ల 60 లక్షల డాలర్ల అప్పునిచ్చినది

వడియారంలో ఆక్రమంగా బ్రాందీ, విస్కీ తయారు చేస్తున్న ఫ్యాక్టరీపేదాడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబర్ 19

మెదక్‌జిల్లాలోని వడియారం గ్రామంలో బ్రాందీ, విస్కీ తయారు చేసి దొంగ లేబిల్స్‌లో ఇతరరాష్ట్రాలకు దొంగరవాణా చేస్తున్న ఒక చిన్న ఫ్యాక్టరీపై ఎక్సైజు అధికారులు మెరపు దాడి జరిపి 5 వందల లీటర్ల దొంగ సారా నింపిన 6 వందల సీసాలను, మరో 5 వందలు ఖాళీ సీసాలను ఎస్సెన్స్ ఉన్న సీసాలను, ఇతరసామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

మెదక్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి. ఎ. హమీద్ శ్రీ జె. రామచంద్రరావు శ్రీ పైజుల్లాఖాన్‌ల తోడ్పాటుతో ఈ దాడి జరిపారు.

బడాయాల వసూళ్లకు గట్టిచర్యలకై యోచన

వివిధ శాఖల అధికారులతో ఆర్థిక మంత్రి రామచంద్రారెడ్డి సమాలోచనలు

హైదరాబాద్, డిసెంబర్ 19 (పి.టి.ఐ)

రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ వనరులను అభివృద్ధి పరచుకోవడానికి అవలంబించవలసిన మార్గాలను గూర్చి ఆర్థిక మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నేడు ఆర్థిక వాణిజ్య పన్నుల విభాగాల అధికారులతో వరుసగా చర్చలు జరిపారు.

పన్నుల ఎగవేతకు ఆస్కారంలేకుండా మొత్తం పన్నులు వసూలు చేయడానికి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని శ్రీరెడ్డి అధికారులకు సూచించారు. ఇప్పుడు వసూలవుతున్న మొత్తాలకు కనీసం ఒకటిన్నర రెట్లయినా వసూలు చేయాలనిఆయన అన్నారు.

ఇతర ఆదాయ శాఖల అధికారులతో కూడా ఆదాయ చర్చించి వీలైనంత ఎక్కువగా వనరులను సమీకరించాలని చెప్పారు.

వివిధ పద్దుల క్రింద ఉన్న బకాయాలను తీసి వాటిని వసూలు చేయడానికి చర్యలు గైకొనవలసిందిగా ఆయన అధికారులను కోరారు.

ప్రభుత్వరంగ సంస్థలలోను, స్వయం పరిపాలనాధికారంగల కార్పొరేషన్లలోను ప్రతి యేటా, మొత్తంమీద వస్తున్న నష్టాల లెక్కతీసి నష్టాలను పూడ్చడం ద్వారా ఆదాయ వనరులను మెరుగుపరచడం గురించి శ్రద్ధ తీసుకోవాలనికూడా ఆయన కోరాడు.

అన్ని అంశాలపై ఆయా శాఖల నుండి సమగ్రమైన నివేదికలు అందిన తర్వాత పరిస్థితిని సమీక్షించి ఆర్థిక నియంత్రణకూ బకాయాల వసూళ్లకూ చర్యలు తీసుకొనగంపని ఆర్థిక మంత్రి ప్రకటించారు.

పంచవర్ష ప్రణాళికను విజయవంతంగా అమలు పరచడానికి ముఖ్యంగా దుర్బల వర్గాల సమున్నతిసాధనకై చేసిన వాగ్దానాన్ని పూర్తిచేయడానికి ఈ చర్యలు అని వార్యమైనవని ఆర్థిక మంత్రి అన్నారు.

నేడే జంటనగరాల పౌరహక్కుల మహాసభ

హైదరాబాద్, డిసెంబర్ 19

జంటనగర పౌర హక్కుల మహాసభ ప్రతినిధుల సమావేశం రేపు మధ్యాహ్నం 3 గంటలకు సారస్వత పరిషత్తు హాలులో జరుగుతుందనికన్వీనర్ శ్రీపి.వెంకటేశ్వర్లు తెలుపుతున్నారు.

అదే స్థలంలో సాయంత్రం 6గంటలకు జరిగే బహిరంగ సభలో శ్రీయుతులు కొల్లా వెంకయ్య, సింగరాజు రామకృష్ణయ్య, నెక్కలపూడి రామారావు, వరవరరావు, ఎమ్.టి.ఖాన్, అలం ఖుండ్‌మిరి ప్రభృతులు ప్రసంగిస్తారు.

బత్తిన సుబ్బారావుకు రాజమండ్రిలో సన్మానం

రాజమండ్రి, డిసెంబర్ 19 (పి.టి.ఐ)

రాష్ట్ర సహకారశాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావును రాజమండ్రి వాణిజ్య మండలి నిన్న సన్మానించింది.

మండలి అధ్యక్షుడు శ్రీ బుర్లిగడ్డ వెంకటస్వామి ఈ సన్మాన సభకు అధ్యక్షత వహించారు. శ్రీ ముద్రగడ సూర్యారావు సన్మాన పత్రం చదివారు. గత రెండు దశాబ్దాలుగా శ్రీ బత్తిన సుబ్బారావు తూర్పు గోదావరి జిల్లా ప్రజలకు ఎనలేని సేవ చేశారని ఆయన సన్మాన పత్రంలో పేర్కొన్నారు.

సీతాఫలమండి రిపబ్లికన్ పార్టీ శాఖ ఎన్నికలు

హైదరాబాద్, డిసెంబర్ 19

రిపబ్లికన్ పార్టీ సీతాఫలమండి శాఖ సర్వసభ్య సమావేశం 23 డిసెంబరునాడు శ్రీమతి జె. తేళ్ళరేణుకు అధ్యక్షతన గీతా మార్కెట్ పాఠశాల చిలుకలగూడాలో జరుగుతుంది. ఈ సమావేశంలో పార్టీ ఎన్నికలు జరుగగలవని కార్యదర్శి శ్రీ ఎం. రాజారామ్ ఆంధ్రప్రదేశ్ పార్టీ అన్నినియోజకవర్గ సెక్రటరీ శ్రీ యం. అంగయ్య ఒక ప్రకటనలో తెలియజేస్తున్నారు.

జైళ్ళ ఐ. జి గా మహేంద్రారెడ్డి నియామకం రద్దు

హైదరాబాద్, డిసెంబర్ 19 [పి.టి.ఐ]

జైళ్ల ఇన్‌స్పెక్టర్‌జనరల్‌గా బి. లేదు డి.ఐ.జి. శ్రీ మహేంద్రారెడి నియామకం చెల్లదని హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ కె. మాధవరెడ్డి తీర్పుచెప్పారు.

జైళ్ళ అదనపు ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న జైళ్ళసహాయ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ కె. యల్. రెడ్డి పెట్టుకున్న దరఖాస్తును పురస్కరించుకొని న్యాయమూర్తి ఈ తీర్పునిచ్చారు. జైళ్ళ శాఖకు ప్రత్యేక నియామక నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని పాటించక 1964నుండి జైళ్ల ఐ.జి.గా ప్రభుత్వం పోలీసుశాఖలోని ఐ. పి. యస్ అధికారులనే నియమిస్తూ జైళ్లశాఖలోవారికి ప్రమోషన్ అవకాశాలు లేకుండా చేసినదని శ్రీ కె.యల్‌రెడ్డి వాదించారు. శ్రీ కె. యల్. రెడ్డికి ప్రమోషన్ ఇచ్చి జైళ్ళ ఐ. జి. గా నియమించాలని కోర్టు ఉత్తర్వు జారీచేసినది.

జనపనారమిలుల కార్మికుల కోర్కెలపై ఒప్పందం కుదరనిస్థితి

న్యూఢిల్లీ, డిసెంబర్ 19 (పి.టి.ఐ)

జనపనారమిల్లుల కార్మికుల కోర్కెల పరిష్కారానికి కేంద్ర కార్మికమంత్రి శ్రీ కె. పి. రఘునాథరెడ్డి ఏర్పాటుచేసిన త్రైపాక్షిక సమావేశంలో ఏఅంశంపైనా కూడా ఒప్పందం కుదరలేదు.

కోర్కెల సాధనకు జనవరి 14నుండి సమ్మెప్రారంభిస్తామని ఈ మిల్లుల కార్మికులు గతంలో హెచ్చరించారు.

పరిష్కారసాధనకై పరోక్షారియత్నంచే నిమిత్తం జనవరి 10వతేదీన కలకత్తాలో ఒక సమావేశం ఏర్పాటు చేసారు.

నేటి ధర్నాలో బోనస్‌మినహా మిగతా సమస్యలపై అంగీకారం కుదిరినటు తెలిసింది. అయితే అన్నిసమస్యలు ఒకేసారి పరిష్కారం కావాలని కార్మికులు అన్నట్లు తెలిసింది.

కర్నాటకలో ఐదుగురు మంత్రుల ప్రమాణ స్వీకారం

బెంగళూరు, డిసెంబర్ 19 (పి.టి.ఐ)

నలుగురు కేబినెట్ హోదాగల మంత్రులు, ఒక సహాయమంత్రి నేడు పదవీ స్వీకార ప్రమాణాలు చేసారు. గవర్నర్ శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా రాజభవన్‌లో వారిచేత పదవీ స్వీకార ప్రమాణాలు చేయించారు.

శ్రీయుతులు ఎన్. చిక్కెగౌడ, ఎన్. రాచయ్య, కె. హెచ్. రంగనాథ్, ఎస్. ఎం. యాహ్యాకేబినెట్ మంత్రులుగాను, శ్రీ కిట్టూరు సహాయ మంత్రిగాను పదవీ స్వీకారం చేసారు.

పెళ్ళికి కూడా ఉద్యమంపల ఆటంకం

సాంగ్లి, డిసెంబర్ 19 (పి.టి.ఐ)

మహారాష్ట్ర కర్ణాటక సరిహద్దు వివాదం మిరాజ్‌లో ఒకపెళ్ళికి అవరోధం కల్పించబోయే పరిస్థితి నిన్న ఏర్పడినది. అయితే చివరకు వధూవరులు కుటుంబాల పట్టుదల వల్ల ఎలాగో పెళ్ళి జరిగి పోయింది.

సాంగ్లి సమీపంలోని ఒక (మహారాష్ట్ర) గ్రామంనుండి వధువు కుటుంబ సభ్యులు మిరాజ్‌కు చేరుకోగలిగారు. కాని వధువు కుటుంబ సభ్యులు పెళ్ళికి బయలుదేరుతుంటే ఆందోళనకారులు వారిని అటకాయించారు. కన్నడ అమ్మాయితో మహారాష్ట్రఅబ్బాయి పెళ్ళి జరగడానికి వీలులేదని వారిపాదం. పెళ్ళి బృందాన్ని వారు కదలనివ్వలేదు. ఒకవంక వాదోపవాదాలు సాగుతుండగానే పెళ్ళి కుమార్తెను తీసుకుని తల్లిదండ్రులు మాత్రం ఎలాగో టాక్సి సంపాదించి మిరాజ్ చేరుకున్నారు. తర్వాత ఆపెళ్ళి యథావిధిగా జరిగిపోయింది.

చిన్న పత్రికలకు న్యూస్ ప్రింట్ కోటా పెంచే వీలులేదని ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 19 (పి.టి.ఐ)

న్యూస్ ప్రింట్ కేసులో సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా చిన్న, మధ్యతరహా వార్తా పత్రికల కోటాలేవన్ కోరినట్లు అదనంగా న్యూస్‌ప్రింట్ కేటాయింపులకు అవకాశం లేదని మంత్రి లోక్‌సభకు తెలియజేశారు.

1973-74 సంవత్సరపు న్యూస్‌ప్రింట్ కేటాయింపులలో 30 శాతం కోత అన్ని పత్రికలకూ సమంగానే వర్తిస్తుందని ఆయన లోక్‌సభకు తెలియజేశారు.

పత్రికలలో ప్రకటనలకు వినియోగించే స్థలాన్ని చట్టరీత్యా పరిమితం చేయటం సాధ్యంకాదని కూడా మంత్రి నేడు లోక్‌సభకు తెలియజేశారు.

పత్రికలలో వార్తలకు 70 శాతం ప్రకటనలకు 30శాతం స్థలాన్ని కేటాయించేట్లు శాసనాన్ని రూపొందించే వీలున్నదా అని శ్రీ మధులిమాయే అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా జవాబిస్తూ ఆయన పైవిషయం చెప్పారు.

వాల్తేర్ వరకు మాత్రమే హౌరా ఎక్స్‌ప్రెస్

సికింద్రాబాద్, డిసెంబర్ 19

ఆగ్నేయ రైల్వే సిబ్బంది ఆందోళన ఫలితంగా హౌరా-హైదరాబాదు ఎక్స్‌ప్రెస్ రైలు విశాఖపట్నం - వాల్తేర్ మధ్య మాత్రమే నడుస్తాయి. అలాగే మద్రాస్ హౌరా జనతా ఎక్స్‌ప్రెస్‌కూడా వాల్తేర్ వరకు మాత్రమే నడుస్తుంది.

బొగ్గుకొరత కారణంగా హుప్లీ మీరజ్ ప్యాసింజర్‌ను హుప్లీ-లోండామధ్య రద్దు చేసారు. ధార్వార్ హుబ్లీ ప్యాసింజర్‌ను, అల్నావార్ దండేలీ ప్యాసింజర్‌లనుకూడా రద్దుచేసారు.

ఆహారమండలాల రద్దు నిర్ణయంపై హైదరాబాద్ మిల్లర్ల హర్షం

హైదరాబాద్, డిసెంబర్ 19 (పి.టి.ఐ)

రాష్ట్రాన్నంతా ఒకే ఆహారమండలంగా చేస్తూ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయంపై హైదరాబాద్ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ హర్షాన్ని వ్యక్తంచేసింది.

ఈ సంఘం అధ్యక్షులు వై. లింగారెడ్డి ఒక ప్రకటనలో ఇంతకుక్రితంకల ఆహార మండలాలు ఉత్పత్తిదారులకేగాని వినియోగదారులకుగాని ప్రయోజనాన్ని చేకూర్చలేదని కృత్రిమ కొరతలను సృష్టించి ధరలను పెంచినదని అవినీతి పెరిగినదనీ ప్రభుత్వానికి అప్పు పెరిగినదని పేర్కొన్నారు.

రాష్ట్రంలో చెరకు ధర టన్ను 110రూపాయలు

ముఖ్యమంత్రి వెంగళరావు ప్రకటన

తిరుపతి, డిసెంబర్ 19 (పి. టి. ఐ)

రవాణా చార్జీలు కాకుండా చెరకు ధర టన్నుకు నూటా పదిరూపాయలుగా ఆంధ్ర ప్రదేశ్‌కు నిర్ణయించారు.

ముఖ్య మంత్రి జె. వెంగళరావు నిన్న తిరుమలలో ఈ సమాచారాన్ని వెల్లడి చేశారు. చిత్తూరు జిల్లా చెరకు ఉత్పత్తి దారుల సంఘం సభ్యులు ఎన్. పి. వెంగల్ రాయనాయుడు మాజీమంత్రి కె. గోపాల నాయుడు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పి. బాలప్ప నాయకత్వంలో ముఖ్యమంత్రిని కలిశారు.

సహకార పంచదార మిల్లులకు వచ్చే నికర లాభాలలో 40 శాతం బోనస్‌గా ఉత్పత్తి దారులకు చెరకు సరఫరా దారులకు లభించుతుందని ముఖ్యమంత్రి ప్రకటించారు.

ప్రతి మూడునెలలకు ఒక్కసారు జిల్లాలలో పర్యటించి ప్రజల ఇబ్బందులను తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికి అధికారులు అనధికారులలో చర్చలు జరిపి ఆయా స్థలాలలోనే ఉత్తర్వులు జారీచేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.

పంటల భీమా పథకం అమలు యోచన లేదు

రాజ్యసభలో షిండే ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 19 (పి. టి. ఐ)

పంటల భీమా పథకాన్ని ప్రవేశపెట్టే సంకల్పం లేదని వ్యవసాయశాఖ సహాయ మంత్రి ఎ. పి. షిండే నేడు రాజ్యసభలో చెప్పారు.

షట్పాత్రపథకంఅమలు

(1వ పేజీ తరువాయి)

కృషిపై వచ్చలు దృష్టినిగిడ్చేట్లు చేయడం అవసరమని ఆయన అన్నారు.

ఆ సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తుందని, ప్రభుత్వోద్యోగాలవల్ల నిరుద్యోగ సమస్య పరిష్కారం కాదనీ, పరిశ్రమలు అవసరమనీ, అందువల్ల ఉద్యోగ వాతావరణం పెచ్చించుటకు రాష్ట్రంలో కేంద్ర, రక్షణ, రాష్ట్ర ప్రాజెక్టుల నిర్మాణానికి అనుమతి, వనరులు పొందగలమని ఆశిస్తున్నామని ఆయన చెప్పారు.

దియ్యం వ్యాపారాన్ని ప్రభుత్వం స్వీకరించడానికి పూర్వం తమ యంత్రాంగాన్ని నిర్మించుకోవడం అవసరమని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన చెప్పారు.

పటణ ప్రాంతాలపై గరిష్ఠ పరిమితి విధించే విషయం కేంద్రానికి సంబంధించినదనీ, కేంద్రం తనకు శాసనం చేస్తే దాని అమలుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు గైకొనగలదని ఆయన చెప్పారు.

వెనుకబడిన ప్రాంతాల గురించి ప్రసావిస్తూ, ఆర్థికాభివృద్ధి కృషిలో రాయలసీమ, తెలంగాణా, సర్కారు జిల్లాలల్లోని వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యత లభించగలదని ఆయన చెప్పారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లభింపజేయాలనే అభ్యర్థనను పరిశీలించగలమని జర్నలిస్టుల సంఘ కృష్ణా జిల్లా శాఖ సమర్పించిన విజ్ఞాపనపత్రానికి సమాధానమిస్తూ ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ వి. విశ్వేశ్వరరావు ఆ సమావేశానికి అధ్యక్షత వహించారు.

సంఘ కార్యదర్శి మధుసూదనరావు విజ్ఞాపన పత్రం చదివి వినిపించారు.

ప్రెస్ క్లబ్ కార్యక్రమానంతరం అధికార, అనధికార ప్రముఖులతో ముఖ్యమంత్రి సమావేశమైనారు.

మరిఆరుగురు బెస్తలు కాకినాడ తీరానికి సురక్షితంగా చేరిక

కాకినాడ, డిసెంబర్ 19 (పి.టి.ఐ)

పశ్చిమబెంగాల్‌లోని 24పరగణాలకు చెందిన మరో ఆరుగురు బెస్తలను గత సోమవారంరాత్రి సముద్రంనుండిఒడ్డునకు సురక్షితంగా చేర్చారు.

వైద్యపరీక్ష జరిపిన తర్వాత వారికి స్థానిక పోలీసుసేవలో వసతి ఏర్పాటు చేశారు. వీరిని త్వరలో వారి స్వస్థలాలకు పంపివేస్తామని పోలీస్ సూపరింటెండెంట్ చెప్పారు.

ఇటీవల బం

పశ్చిమాసియాశాంతి చర్చలు రేపు ప్రారంభం

సమితి ప్రధాన కార్యదర్శి వాల్డేమ్ ప్రకటన

ఐక్యరాజ్యసమితి, డిసెంబర్ 19 (రాయిటర్)

పశ్చిమాసియాలో శాంతిసాధనకు వచ్చే శుక్రవారం ఉదయం 10-30 గంటలకు (స్థానిక కాలమానం) జెనీవాలో మహాసభను ఏర్పాటు చేసున్నట్లు ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి వాల్డేమ్ గత రాత్రి ప్రకటించారు.

అమెరికా, రష్యాలు పంపిన ఒకే విధమైన లేఖల ఆధారంగా వాల్డేమ్ పైవిధంగా ప్రకటించారు. శాంతి చర్చల ఆరంభ సమావేశానికి అధ్యక్షతవహించవలసిందిగా కూడా వాల్డేమ్‌ను అమెరికా, రష్యాలు కోరాయి.

అమెరికా-రష్యా ప్రతిపాదనను తమ తమ ప్రభుత్వాలకు అందజేయవలసిందిగా ఈజిప్టు, ఇజ్రాయేల్, జోర్డాన్, సిరియా ప్రతినిధులకు వాల్డేమ్ కోరారు.

ఆదివారంనాడు ఇజ్రాయేల్ విదేశాంగమంత్రి ఎబాన్ హాజరుకానున్నట్లు జెరుసలామ్‌లో నిన్న ప్రకటించారు.

గుంటూరులో 23న శ్రీశ్రీ అధ్యక్షతన పౌర హక్కుల సభ

గుంటూరు, డిసెంబర్ 19

గుంటూరు జిల్లా పౌర హక్కుల మహాసభ వచ్చే ఆదివారంనాడు ఇక్కడ మహాకవి శ్రీశ్రీ అధ్యక్షతన జరుగుతుంది. సోషలిస్టు నాయకుడు జార్జ్ ఫెర్నాండెజ్, రైల్వే కార్మిక నాయకుడు పియ గుప్త, విప్లవ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి, మార్క్సిస్టు లెనినిస్టు పార్టీ నాయకులు శ్రీ కొల్లా వెంకయ్య చౌదరి సంఘీభావం ప్రకటిస్తారు. సర్వోదయ నాయకుడు శ్రీ రతన్‌దాసు విప్లవ కవి వరవరరావు ప్రభృతులు ప్రసంగిస్తారు.

కేరళలో దొంగనోట్లు తయారుచేసే ముఠా అరెస్టు

కొట్టాయం, డిసెంబర్ 19 (పి.టి.ఐ)

వందరూపాయల దొంగనోట్లను అచ్చువేసే ఒకముఠాను పట్టుకొన్నట్టు పోలీసులు నిన్న తెలియచేశారు.

ఈ సందర్భంగా ఇప్పటివరకు 13 మందిని అరెస్టు చేసారు. 146600 విలువగల దొంగనోట్లను వివిధ స్థలాలలో స్వాధీనం చేసుకున్నారు. ఈనోట్లు ముద్రణకు ఉపయోగించిన ఎనిమిదిబ్రాకులను ఈ ముఠా సాగిస్తున్న వ్యాపారానికి సంబంధించిన కొన్ని పత్రాలను వారు వశపరచుకున్నారు.

ఈదొంగనోట్ల వ్యాపారాన్ని సాగిస్తున్న వారిలో ఒక మిలుయఱమాని పి.రత్నుల్ డి. జానియరు ఇంజనీరు, తమిళనాడుకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొందరున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు.

అధ్యాపకులసామూహిక సెలవువల్ల గుజరాత్‌లో కాలేజీల మూసివేత

అహమ్మదాబాద్, డిసెంబర్ 19 (పి.టి.ఐ)

ఉన్నత విద్యావంతులైన అధ్యాపకులకు డిమానిస్టైజేషన్‌కు పెద్ద వేతనాలు, ఒకే రకమైన డి. ఎ. చెల్లించాలని కోరుతూ అధ్యాపకులు సామూహికంగా సెలవు పెట్టడంవల్ల గుజరాత్‌లోని పంద కాలేజీలు, ఆరు విశ్వవిద్యాలయాలు మొన్న పనిచేయలేదు.

విశ్వవిద్యాలయ వ్యవస్థలో మార్పులు తేవాలని, విద్యాసంబంధమైన ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని నాలుగుమాసాల క్రితం ప్రభుత్వానికి అందజేసిన ఒక మెమొరాండంలో అధ్యాపకులు కోరారు.

గుజరాత్ కాలేజీ అధ్యాపక సంఘాల సమాఖ్య పిలుపు మేరకు వీరు నిన్న సామూహికంగా 'క్యాజువల్ లీవు' తీసుకున్నారు.

ముఖ్యమంత్రికి వరంగల్ గంగపుత్ర సంఘ స్వాగతం

వరంగల్, డిసెంబర్ 19

వరంగల్ జిల్లా గంగపుత్ర సంఘం అధ్యక్షుడు శ్రీ కె. కుమారయ్య నాయకత్వంలోని ఒక బృందం ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుకు కాజీపేటలో ఇటీవల మన స్వాగతం ఇచ్చింది.

ముఖ్యమంత్రి తిరుపతి వెళ్ళుతున్న సందర్భంలో గంగపుత్రసంఘం ఆయనకు ఈ స్వాగతాన్ని ఇచ్చినది.

కొత్తగూడెం ఆర్.టి.సి ఉద్యోగుల కోర్కెల దినం

కొత్తగూడెం, డిసెంబర్ 19

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమంగా కరువు భత్యం కావాలని డ్రైవరు కండక్టర్ ఉద్యోగాలను క్రమబద్ధం చేయాలని, వేతనాల బకాయాలను వెంటనే చెల్లించాలని కోరుతూ కొత్తగూడెం లోకల్ ట్రాన్స్‌పోర్టు డిపో ఉద్యోగులు నిన్న డిపో ఆవరణలో కోర్కెల దినాన్ని జరుపుకున్నారు.

డిపో మేనేజర్ ఎన్. నాగరాజ్‌కు వారు ఒక మెమొరాండాన్ని అందచేశారు.

విశాఖకు గోదావరి నీటి మళ్ళింపునకు నిధులు

రాష్ట్ర అభ్యర్థనపై నిర్ణయం ప్రస్తుతానికి వాయిదా

న్యూఢిల్లీ, డిసెంబర్ 19 (పి. టి. ఐ)

విశాఖ పట్టణంలో నెలకొల్పతలచిన ఉక్కు ఫ్యాక్టరీకి వలసిన నీటిపరిమాణాన్ని న్యాయతనూ గనులు, ఉక్కు మంత్రిత్వశాఖ నిర్ధారించిన మీదటే గోదావరి నదీ జలాల మళ్ళింపు పథకం పని ప్రారంభించడంకోసం 50 లక్షల రూపాయల మేర రుణసహాయం అవసరమనే అభ్యర్థనపై ప్రభుత్వం తుది నిర్ణయం గైకొంటుంది.

రాష్ట్ర ప్రభుత్వానికి ఆ విషయం తెలిపినట్టు లోక్‌సభలో నిన్న ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధాన మిచ్చారు. ఆ ప్రాజెక్టుకు సంబంధించి వివరాలతో నూతన నివేదిక రచనా కార్యక్రమాన్ని త్వరలో చేపట్టనున్నట్టుకూడా లోక్‌సభలో తెలిపారు.

వివిధదేశాల కమ్యూనిస్ట్ నాయకుల సమావేశం

మాస్కో, డిసెంబర్ 19 (ఎ ఎఫ్.పి)

సిద్ధాంత సమస్యపై చర్చించేనిమిత్తం రష్యా, తూర్పుయూరప్‌రాజ్యాలు, క్యూబా మంగోలియాల కమ్యూనిస్ట్ పార్టీల కార్యదర్శుల స్థాయి సమావేశం నిన్న ఇక్కడ జరిగినట్టు టాస్ వార్తా సంస్థ తెలిపింది.

హెచ్.ఎ.ఎల్. సిబ్బంది సమ్మె నోటీసు

హైదరాబాద్, డిసెంబర్ 19 (పి. టి. ఐ.)

కోర్కెల సాధనకు వచ్చే నెల 28 తేదీ తరువాత ఏ క్షణమైనా సమ్మె ప్రారంభిస్తామని హిందుస్తాన్ ఎయిరోనాటిక్స్ కార్మిక సంఘం నోటీసు ఇచ్చింది.

చేనేతరంగంలో చీరెలు ధోవతుల ఉత్పత్తి

రిజర్వేషన్‌కై శాసనంచేయాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి

విజయవాడ, డిసెంబర్ 19 (పి.టి.ఐ)

చీరెలు, ధోవతులు, తువ్వాలలఉత్పత్తిని చేనేత పరిశ్రమకు ప్రత్యేకంఏదానికై చట్టం రూపొందించాలని కేంద్రాన్ని అర్థించినట్టు రాష్ట్ర ప్రభుత్వం తెలియచేసిందని రాష్ట్ర చేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య చెప్పారు.

కొన్ని వస్తువుల ఉత్పత్తిని అమురపరిశ్రమల రంగానికి ప్రత్యేకించాలని కేంద్రం యోచిస్తున్నట్టు కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఇటీవల పార్లమెంటులో చేసిన ప్రకటనను తాను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొనవచ్చాననీ ఈ విషయంలో కేంద్రంతో సంప్రదించాలని తాను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన మెమొరాండంలో తాను విజ్ఞప్తి చేసానని శ్రీ ప్రగడ కోటయ్య చెప్పారు.

స్వామి ముక్తానంద పరమహంస

హైదరాబాద్, డిసెంబర్ 1

మహారాష్ట్రలోని గణేశపురి ఆశ్రమ అధిపతి స్వామి ముక్తానంద పరమహంస ఈనెల 7వతేదీన నగరానికి విచ్చేసి వారం రోజులపాటు ఉన్నారు.

గవర్నర్ శ్రీ ఖందూభాయ్ దేశాయ్, ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటే పలువురు ఇతర ప్రముఖులు ఆయనను దర్శించుకున్నారు.

హీత్ చైనా పర్యటన వాయిదా

లండన్, డిసెంబర్ 19 (రాయిటర్)

దేశం నేడు తీవ్రపరిస్థితిని ఎదుర్కొంటున్న దృష్ట్యా వచ్చే నెల జరపవలసిన పెకింగ్ పర్యటనను వాయిదా వేసుకుంటున్నట్టు బ్రిటిష్ ప్రధాని ఎడ్వర్డ్ హీత్ నిన్న పార్లమెంటులో చెప్పారు.

నేపాల్ పోలీసులకూ, ప్రభుత్వ వ్యతిరేక బలాలకూ మధ్య ఘర్షణ

కాఠ్మాండు, డిసెంబర్ 19 (ఎ. ఎన్. ఐ)

ప్రభుత్వ వ్యతిరేక బలాలకూ, నేపాల్ పోలీసులకు మధ్య గత ఆదివారంరాత్రి భారత-నేపాల్ సరిహద్దులలోని బిరాట్ నగర్ పట్టణ సమీపాన జరిగిన సంఘర్షణలో ఒక కానిస్టేబిల్‌తోసహా ఇద్దరు మరణించినట్టు హోంమంత్రిత్వశాఖ ప్రతినిధి నిన్న ఇక్కడ తెలిపారు.

చంచల్‌గూడ జూనియర్ కాలేజి తెలుగు సమితి

హైదరాబాద్, డిసెంబర్ 19

చంచల్‌గూడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు సారస్వత సంఘానికి డాక్టర్ దివాకర్ల వెంకటావధాని ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సయ్యద్ వజీర్ అలీ సభకు అధ్యక్షతవహించారు.

విద్యార్థి సంఘాధ్యక్షుడు శ్రీ సయీద్ బిన్ అహ్మద్, ఆచార్య అవధానిని పువ్వులాలంకృతులను చేయగా, సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ ఎల్. లక్ష్మణ్ శాలువనిచ్చి సమర్పించారు.

శ్రీ కె. రామాచారి అవధాని ప్రతిభ ప్రశంసిస్తూ ఉపన్యసించారు.

విద్యార్థి సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఆంజయ్య వందన సమర్పణ చేశారు.

ఫతేనగరికి విద్యుచ్ఛక్తి సరఫరా

హైదరాబాద్, డిసెంబర్ 18

నాగారం సమీపంలోనున్న ఫతేనగరి ప్రాంతంలో విద్యుచ్ఛక్తి సరఫరాను మాజీ హోంమంత్రులు సర్వశ్రీ ఆర్. డి. ఓ. సత్యనారాయణ, జి. ఎస్. రెడ్డి ఇటీవల ప్రారంభించారు.

నున్నటైన మీసమునకు
"రెండు వైపులా పదును గలది"
రేజరులో విరగనిది
ఎక్కువ కాలం మన్నునది.
ZENITH
ZENITH
SPECIAL BLADE
ఎల్లప్పుడూ వాడండి
జెనిత్ స్పెషల్
ఆనందదాయకమైన మీసమునకు
డజ 10 పైసలు (స్థానిక పన్నులు అదనం)
mem/ci/13 16

తొందరపడి పాకిస్తాన్‌తో దౌత్య సంబంధాల పునరుద్ధరణ జరగదు

న్యూఢిల్లీ, డిసెంబర్ 19 (పి.టి.ఐ)

ఉభయ దేశాల మధ్యకల మరింత ప్రధానమైన సమస్యలు పరిష్కారమయ్యే వరకూ భారత-పాక్ దౌత్య సంబంధాల పునరుద్ధరణ ప్రసక్తి దాదాపు లేనట్టే.

ప్రధానమైన సమస్యలు పరిష్కరించుకోకముందే దౌత్యసంబంధాల పునరుద్ధరణకు ఏ చర్య గైకొన్నా ప్రయోజనం ఉండదని మన ప్రభుత్వం భావిస్తున్నది.

విదేశాంగ మంత్రి స్వరణ్‌సింగ్ నిన్న ఇక్కడ తమ మంత్రిత్వశాఖకు చెందిన పార్లమెంటరీ సలహాసంఘ సమావేశంలో మాట్లాడుతూ పైవిషయం చెప్పారు.

ఆసియాదేశాల భద్రతా ఏర్పాటు ప్రతిపాదన సమస్యను కొంతమంది సభ్యులు ప్రస్తావించారు.

భారత్-రష్యా సంయుక్త ప్రకటనలో సూచించినట్టు, జెనీవా పర్యటన సందర్భంలో ఆవిషయంపై వివరంగా చర్చ జరగలేదని విదేశాంగమంత్రి స్వరణ్‌సింగ్ చెప్పారు.

అయితే, ఆ ప్రతిపాదనలోని మౌలిక ఆశయం ప్రభుత్వానికి తెలుసునని ఆయన చెప్పారు.

అదేదో రక్షణ ఒడంబడిక వంటిదని చిత్రీకరించడానికి రష్యాను శంకించే కొంతమంది జరుపుతున్న యత్నాలను ప్రస్తావిస్తూ, ఆ నతిపాదనపై మన అభిప్రాయాలతో అది పోసగదని ఆయన చెప్పారు.

యూరప్ దేశాల భద్రతా ఏర్పాటు ప్రతిపాదనే ఒక రూపం ధరించడానికి 26 లేక 27 సంవత్సరాలు పట్టినదని ఆయన ఈ సందర్భంలో ఉదహరించారు.

నేడు ఆసియాలో కూడా సంఘర్షణ నెలకొన్న ప్రాంతాలు ఉన్నాయి. ఆ ప్రాంతాలలో తిరిగి శాంతియుత పరిస్థితులు నెలకొనడానికీ దీర్ఘకాలం పడుతుంది. ఆసియా భద్రతా ఏర్పాటు ప్రతిపాదన ఒక నిర్దిష్ట రూపం ధరించడానికి ఆ శాంతియుత పరిస్థితుల పునరుద్ధరణ అవసరమని ఆయన చెప్పారు.

బస్సు తలక్రిందు కాగా బాలిక మృతి

హైదరాబాద్, డిసెంబర్ 19

పశ్చిమగోదావరిజిల్లా సత్యనారాయణపురంవద్ద మొన్న బస్సుతల కిందులుకాగా 8సంవత్సరాల బాలిక అక్కడికక్కడే మరణించినదని మరి ఆరుగురికి గాయాలు తగిలాయని అధికార సమాచారం అందినది. గాయాలు తగిలినవారిని ఏలూరు ఆసుపత్రిలో చేర్చారు.

మిర్యాలగూడెంలో 286 స్వయం ఉపాధికల్పన పథకాలకు మంజూరీ

మిర్యాలగూడెం, డిసెంబర్ 19 (ఎ. ఎన్. ఎస్.)

బ్యాంకుల సహకారం ద్వారా రాష్ట్ర పరిశ్రమలశాఖ మిర్యాలగూడెంలో స్వయం ఉపాధి కల్పన పథకాలను ప్రారంభిస్తున్నది.

ఉపాధి కల్పన పథకాల పనులను చురుకుగా కొనసాగించడానికి ఏర్పాటు చేసిన అధికారుల బృందం పర్యటనకు ముందు ఇక్కడ 45లక్షల పెట్టుబడులతో కూడిన 286 పథకాలకు మంజూరీ ఇచ్చారు.

వీనిలో ఇంతవరకు 90 యూనిట్లు ప్రారంభించబడి, 280 మందికి ఉపాధి కల్పించారు.

పరిశ్రమలశాఖకు, కెనరా బ్యాంకుకు చెందిన అధికారుల సాంకేతిక బృందం నల్లగొండజిల్లాలో ఈ నెల 10 వ తేదీ నుండి జరిపిన పర్యటనలో 7 లక్షల 82 వేల పెట్టుబడులతో కూడిన 46 స్వయం ఉపాధి కల్పన పథకాలకు మంజూరీ ఇచ్చింది.

ఇంతవరకు ఈ బృందం జిల్లాలోని నాగార్జునసాగర్, మిర్యాలగూడ, దేవరకొండ, చండూర్ ప్రాంతంలో పర్యటించింది.

ఈ బృందం ఈనెలారువరకుజిల్లాలో పర్యటన జరిపి పెద్ద సంఖ్యలో ఉపాధి పథకాలకు మంజూరీ ఇవ్వవచ్చునని భావిస్తున్నారు.

విజయవాడ

పరిశ్రమలశాఖ ద్వారా స్థాపించేస్వయం ఉపాధికల్పన పథకాలకు ఆర్థికసహాయానికి సంబంధించిన పనులను చురుకుగా కొనసాగించడానికై అధికారుల బృందాన్నొకదానికిని ఏర్పాటుచేసినట్టు విజయవాడలోని పరిశ్రమలశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ తెలిపారు.

ఈబృందం జిల్లాలో పర్యటిస్తున్నదనీ, ఇంతవరకు బృందాన్ని కలుసుకొనని దరఖాస్తుదారులు ఈనెల 21, 22 తేదీల్లో విజయవాడలో వాణిజ్య, పరిశ్రమలశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయానికి హాజరుకావాలని ఆయన తెలియచేశారు.

మహబూబాబాద్

పరిశ్రమలశాఖకు, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌కు చెందిన అధికారుల బృందం ఈ నెల 15 వ తేదీన మహబూబాబాద్‌ను సందర్శించి 40 వేల రూపాయల పెట్టుబడితో కూడిన ఏడు స్వయం ఉపాధి కల్పన పథకాలను ఆమోదించింది. ఈ బృందం మొత్తం 11 మంది నిరుద్యోగులైన విద్యావంతులను ఇంటర్వ్యూచేసి ఏడుగురిని ఎంపిక చేసింది.

ఎంపికకైన ప్రతిఅభ్యర్థి తన ఉపాధి కల్పన పథకం పెట్టుబడిలో పది శాతం మేరకు తానే భరించవలసి వుంటుంది. మిగిలిన మొత్తం మేరకు పరిశ్రమల శాఖ, 80 శాతం మొత్తాన్ని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ఇస్తాయి.

మెదక్ జిల్లాలో హరిజన గృహాల నిర్మాణానికి లక్ష మంజూరు

సంగారెడ్డి, డిసెంబర్ 19

మెదక్ జిల్లాలోని పది జయంతి గ్రామాలలో గృహవసతి లేని హరిజనులకు 62 ఇళ్ళను నిర్మించి ఇవ్వడానికి ప్రభుత్వం ఒక లక్ష 4 వేల రూపాయలను విడుదల చేసిందని కలెక్టర్ శ్రీ మహ్మద్ మహమూద్ అలీ తెలియచేశారు.

శరీరము యొక్క పూర్తి వికాసమునకు-షార్కోఫెర్రాల్
ఏ టానికైతే మిమ్మల్ని మీ తండ్రి కంటే రెండు అంగుళములు పొడుగు ఎదగనిచ్చిందో అదే టానిక్ మీరు మీ బిడ్డకు ఇవ్వకండి?



జై కిసాన్ తో చేయుడు సేద్యం
ఒక రూపాయకు నాలుగు తత్ఫలం

మీకు కావలసిన రసాయనిక ఎరువులను సరియైన ధరలకు మీ సమీపానగల జువారి డీలరు నుండి తెచ్చుకొనండి. మెరిసే పసుపు పచ్చని రంగుతో ఆకర్షణం జైకిసాన్ చిహ్నం కలిగి వుంటుంది.

జువారి అగ్రోకెమికల్స్ లిమిటెడ్, గోవా
వారి రసాయనిక ఎరువులు
ప్రాంతీయ విక్రయ కార్యాలయాలు:
బెంగుళూరు, ఢిల్లీ, హాజీపూర్, నాగపూరు, పూనా, సికింద్రాబాదు.

HERCULES
HERCULES ROLLING SHUTTERS PVT. LTD.
104, STEEL CENTRE IRON MARKET, BOMBAY-9
Phone: 326676 Grams: HERCUROLL
అడగండి!
* రోలింగ్ షట్టర్ లేత్‌లు
* వెల్డింగ్ జాయింట్లు లేకుండా సెడ్‌గైడు మరియు బాటమ్ రైల్స్
తయారీదారు:
హెర్క్యులెస్ రోలింగ్ షట్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్
104, స్టీల్ సెంటర్, ఐరన్‌మార్కెట్, బొంబాయి-9
ఫోను: 326676
గ్రామ్:HERCUROLL
డిస్ట్రిబ్యూటర్లు:
* మెస్సర్స్ రాప్ అండ్ రాయ్, 5-1-752 ఫస్ట్‌ఫ్లోర్, బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్-1. ఫోను: 44497
* మెస్సర్స్ శ్రీనివాస్ ఇంజనీరింగ్ కార్పొరేషన్, స్టేషన్‌రోడ్, పవర్‌పేట, ఏలూరు. (పశ్చిమ గోదావరి జిల్లా) ఫోను: 253
* మెస్సర్స్ కె. గోపాలయ్య, రాజాజీ స్ట్రీట్, అనంతపూర్.
* మెస్సర్స్ సి. ఎస్. రెడ్డి, 40/441-ఎ. కె ట్రేడ్‌స్ట్రీట్‌రోడ్, కర్నూలు.
* మెస్సర్స్ సోహమ్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, 18-2-20, మహారాణిపేట, విశాఖపట్నం-2. ఫోను: 4536

పెద్ద కర్మ

కీ॥శే॥ గుండి యెల్లయ్య తేదీ 11-12-73 సా॥ 6.00 గం.లకు స్వర్గస్థులైనారు వీరి పెద్దకర్మ 20-12-73 తేదీ గురువారం 4.00 గం.లకు అలియాబాదు 18-5-282 గల గృహంలో జరుపబడును. బంధుమిత్రులు దయచేయ ప్రార్థన. ఇట్లు
గుంటి కుమారస్వామి

(R-5356)

క్రిస్మస్ మరియు నూతన సంవత్సర
కేక్ లు
అమ్మబడును
వివాహాలు-జన్మదిన బుకింగ్
కేక్ లు స్పెషలిస్టులు
పంజాబ్ బేకరీ
(హైజీన్ కన్‌ఫెక్షనరీ)
బాంబ్లీ, పబ్లిక్‌గార్డెన్ లోప,
హైదరాబాద్ (ఆ. ప్ర.)
(R-6455)

క్రిస్మస్ మరియు నూతన సంవత్సర
కేక్ లు
అమ్మబడును
వివాహాలు-జన్మదిన బుకింగ్
కేక్ ల స్పెషలిస్టులు
నగీనా బేకరీ
(హైజీన్ కన్‌ఫెక్షనరీ)
కాచిగూడ, పబ్లిక్‌టాకీస్ సమీపంలో
హైదరాబాద్ (ఆ. ప్ర.)
ఫోన్: 44887.
(R-6434)

వరంగల్ జిల్లాలో సంతృప్తికరమైన దబ్బీ పెట్టు పంట

వరంగల్, డిసెంబర్ 19 (పి.టి.ఐ)

తగినంతవర్షం కురియనందువల్ల మామూలు కోటు జిల్లాలో 11600 ఎకరాల మెట్ట పంట దబ్బతినడంతప్ప. వరంగల్‌జిల్లాలో మిగతా జిల్లాలన్నిటిలో దబ్బీ మెట్ట పంట పరిస్థితి సంతృప్తికరంగానేకన్నది.

ఈ జిల్లాలో మామూలుగా 916 మిల్లి మీటర్ల వర్షపాతం ఉంటే జూన్-నవంబర్ మధ్య కాలంలో ఈ సంవత్సరం 838 మిలి మీటర్ల వర్షం పడింది.

ఒక వర్షంపడుతూనాలోవర్షంమా తమే సగటు వర్షపాతంకంటే 14 పాయింటు తక్కువగాపడింది. ములుగు తాలూకాలో ఈసారి వర్షం సగటు వర్షపాతంకంటె పది శాతం అధికంగా పడింది.

ఈజిల్లాలో ఆరీ తొలివరిపంట సగటు విస్తీర్ణం రెండులక్షల పదివేల ఎకరాలు కాగా ఈసారి లక్ష 88వేల ఎకరాలలో సాగయింది. అరీఫ్ మెట్టపంట సగటు విస్తీర్ణం రెండు లక్షల 91వేలు కాగా ఈసారి రెండు లక్షల 91వేల ఎకరాలవరకు సాగయింది.

పరకాల జనగామ తాలూకాలలో అరీఫ్ తొన్నపంట బాగా దబ్బతిన్నది.

రాష్ట్రంలోని గ్రామీణ విద్యుత్ సహకార సంస్థలకు రుణ సహాయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 19 (పి. టి. ఐ.)

ఆంధ్ర ప్రదేశ్‌లో పిల్లలకి గ్రామీణ విద్యుత్ సహకార సంస్థలకు రుణసహాయం ఇచ్చే అవకాశం లేదనడానికి వీలులేదని నిన్న లోక్‌సభలో నరసింహారెడ్డి మరి కొందరు వేసిన ప్రశ్నకు ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖల సహాయ మంత్రి కె. సి. పంత్ సమాధానమిచ్చారు.

కరీంనగరంజిల్లా సిరిసిల్ల తాలూకాలో గ్రామీణ విద్యుత్ సహకారసంస్థ ఒకటి పనిచేస్తున్నది మరో రెండు ఇట్టి సహకార సంస్థలను ఏర్పాటుచేసే ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. వీటిలో ఒకటి చిత్తూరు జిల్లాలో ఏర్పాటు చేస్తారు ఈ సంస్థలకు సహాయానికై ఇంతవరకు గ్రామీణ విద్యుత్ కార్పొరేషనకు ఎట్టి అభ్యర్థనలు అందలేదని ఆయన తెలిపారు

వ్యవసాయోత్పత్తికి ప్రాధాన్యతనిచ్చే రీతిలో ప్రణాళికల రూపకల్పన

ముఖ్యమంత్రికి కిసాన్‌సంఘ్ సూచన

హైదరాబాద్, డిసెంబర్ 19 (ఎ.ఎన్.ఎస్)

వ్యవసాయ ఉత్పత్తికి ప్రాధాన్యత నిస్తూ భవిష్యత్ ఆర్థిక ప్రణాళికను రూపొందించాలని భారతీయ కిసాన్ సంఘ్ ఆంధ్ర ప్రదేశ్ శాఖ ప్రభుత్వాన్ని అభ్యర్థించినది.

కిసాన్ సంఘ్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు కాసనపల్లి శ్రీ జి. రామచంద్రరావు నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావును కలుసుకొని ఈ విషయంలో ఒక మెమొరాండాన్ని అందజేసింది.

రైతు సహకార సంఘాల అధ్యక్షుల ఎదుట ఫ్యాక్టరీలు నెలకొల్పడం, ఒక హెక్టారుకుండి మరో హెక్టారుకి ఎదుట సరఫరాలో పరిణామరకంగా నిలిచే గుండాలూరర్తు, ఎరువుల ఫ్యాక్టరీలలో సమ్మెలు, లాకౌట్లను నిషేధించడం రైతులకు సరఫరా అయ్యే విద్యుచ్ఛక్తి రేట్లు తగించడం, రుణాలపై వడ్డీ రేటును తగించడం, భూ పరిమితుల చట్టంలో మార్పులు తేవడం వంటి చర్యల వల్ల వ్యవసాయోత్పత్తులు పెరగడానికి అవకాశం ఉంటుందని మెమొరాండంలో సూచించారు.

ఈ సూచనలను సానుభూతితో పరిశీలిస్తానని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, ప్రతినిధివర్గానికి హామీ ఇచ్చారు.

కిసాన్‌సంఘ్ రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ సూర్యనారాయణరెడ్డి, కార్యదర్శి శ్రీ జోగారెడ్డి, మల్యాలసీమ అధ్యక్షుడు శ్రీ మల్లారెడ్డి ఈ ప్రతినిధివర్గంలో ఉన్నారు.

విద్యారంగంపై ప్రణాళికా పెట్టుబడి తగ్గింపు

న్యూఢిల్లీ, డిసెంబర్ 19 (పి.టి.ఐ)

ఐదవ పణాళికలో విద్యారంగానికి కేటాయించ తలచినమొత్తాన్ని 8200 కోట్లనుండి 1726 కోటుకు తగ్గించినట్లు విద్యా వ్యవహారాల మంత్రిత్వ శాఖ పార్లమెంటరీ సలహా సంఘ సమావేశంలో నిన్న ఇక్కడి మాట్లాడుతూ మంత్రి నూరుల్ హసన్ చెప్పారు.

విద్యారంగానికి 8200 కోట్ల రూపాయలు అవసరమని పరిశీలక బృందం పణాళిక ముసాయిదాలో సూచించింది. ఆ మొత్తాన్ని ఇప్పుడు 1726 కోట్ల రూపాయలకు తగ్గించారు.

అంగవికలురైన పిల్లల సంక్షేమంకోసం ఐదవ పణాళికలో కేటాయించ తలచిన 11 కోట్ల రూపాయల మొత్తం ఏమీ తన సరిపోదనీ దేశంలో అంగవికలురైన పిలల సంఖ్య రెండు లక్షలు ఉన్నదనీ ఈ కేటాయింపు పథకం ఒక్కొక్కరికి నెలకు రూపాయల వంతున మాత్రమే లభిస్తుందనీ ఒక సభ్యుడు అన్నారు.

వనరుల కొరత కారణంగా ఆ కేటాయింపును హెచ్చించడం సాధ్యంకాదని మంత్రి చెప్పారు.

పెర్యూల్ కులాలు, తగలకు చెందిన విద్యార్థులకు ప్రత్యేక హాస్టళ్ళ నిర్మాణం చదవడంద్వారా విశేషత పొందినవారు సరికాదని

అ హాస్టళ్ళలో మిగతా వారికి కూడా కొంత భాగం కేటాయించడం ఉచితమనే ఒక సూచనతో మంత్రి హసన్ ఏకీభవించారు

దేశమంతటా ఒకే పద్ధతి విద్యావిధానం అవసరమనే వివరాన్ని అత్యధికరాష్ట్రాలు అంగీకరించాయని. ఇంకా కొన్ని రాష్ట్రాలు మాత్రం ద్విభాషా విధానం గైకొనలేదని, ఆ విషయం ఆ విషయాన్ని పరిశీలించడానికి వచ్చే సంవత్సరం అక్టోబర్ లో విద్యా వ్యవహారాల కేంద్ర సలహా మండలి సమావేశాన్ని ఏర్పాటు చేయగలమనీ మంత్రి హసన్ చెప్పారు.

బంగాదేశ్ సైన్యానికి భారత స్నేహచిహ్నంగా ట్రాఫీ బహూకరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 19 (పి. టి. ఐ.)

భారత బంగ్లాదేశ్ సైన్యాల స్నేహ సంబంధాలకు చిహ్నంగా బంగ్లాదేశ్ హైకమిషనర్ ఎ ఆర్ మలిక్‌కు భారత సైనిక దళాల పదానాధికారి జనరల్ జి జి బెవూర్ ఒక ట్రాఫీని అందజేశారు. ఈ ట్రాఫీని రెండు మీటర్లలో దీర్ఘచతురస్రం ఇండియా గేట్, అమర సైనికోత్తమ స్తంభాలు లాంటివి పైభాగాన హెలిమెట్ ఏ తిరుగుతున్నది.

ఆ ట్రాఫీపై బంగ్లాదేశ్ సైన్యానికి భారత సైన్యం నుండి స్నేహచిహ్నంగా అన్న అక్షరాలు చెక్కబడినవి.

ఎక్కువ చెల్లించకండి!
మీకు కావలసిన ట్రక్ డైరెక్టు
హైదరాబాదు పెరు డీలర్ల అసోసియేషన్
హైదరాబాదు, ఫోన్ నెం: 56351
వద్ద బుక్ చేసుకొనండి!

దిగువ మాసాలకు క్రింది తెల్పిన ట్రక్ డైరెక్టు హైదరాబాదు జిల్లాలో రిజిస్టరైన ట్రక్కులు మరియు బస్సులకు అసోసియేషన్ నిబంధనలననుసరించి కంపెనీ వారికి సిఫారసు చేయబడిన రకాల జాబితా పకారం మా అసోసియేషన్ ద్వారా సరఫరా చేయుటకు దైదు డీలరు నిశ్చయించినారని తత్సంబంధిత సంతోషిస్తున్నారు.

జనవరి	1973	...	...	...	1837	టెన్లు
ఫిబ్రవరి	1973	...	...	...	1713	టెన్లు
మార్చి	1973	...	...	...	1531	టెన్లు
ఏప్రిల్	1973	...	...	...	1622	టెన్లు
మే	1973	...	...	...	2115	టెన్లు
జూన్	1973	...	...	...	1662	టెన్లు
జూలై	1973	...	...	...	1918	టెన్లు
ఆగస్టు	1973	...	...	...	2027	టెన్లు
సెప్టెంబరు	1973	...	...	...	2106	టెన్లు
అక్టోబరు	1973	...	...	...	2790	టెన్లు
నవంబరు	1973	...	...	...	2013	టెన్లు
				మొత్తం:	22889	టెన్లు

హైదరాబాదు ట్రైర్ డీలర్స్ అసోసియేషన్
హైదరాబాదు.
(IZRA)

ANCHOR
NOW INTRODUCES
SWITCHGEAR
World challenge quality

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్
టెండరు ప్రకటన
నెం: పి డి/డిబిఎస్/8/73
తేదీ: 10 12-73

మా వివిధ డివిజన్లలో లభ్యమయ్యే బాలీ బరన్ బార్బ్ "యథాతథస్థితి"పై అమ్మకమునకై సీలువేయబడిన టెండరు కోరబడుచున్నవి.

టెండరు డాక్యుమెంట్లు మరియు అమ్మకం నిబంధనలను దిగువ సంతకం చేసిన వారి నుండిగాని లేదా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, మెహర్‌మంజిల్, పోస్టు, హైదరాబాదు-4 ఆం. ప్ర. వారి నుండి 12-1-1974న తేదీలోగా వాపసు చేయబడని రు 10/-లు రొక్కంగాగాని లేదా మనియార్డరు ద్వారా గాని చెల్లించి పొందవచ్చును.

టెండరు స్వీకరించుటకు ఆఖరు తేదీ: 19-1-1974.

జనరల్ మేనేజరు
ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్
కొత్తగూడెం కాలరీస్ పోస్ట్
ఖమ్మంజిల్లా, ఆం. ప్ర

సోషలిస్టుపార్టీ నగర కమిటీ పునర్నిర్మాణం

హైదరాబాద్, డిసెంబర్ 19

సోషలిస్టుపార్టీ హైదరాబాద్ నగర అడ్‌హాక్ కమిటీ ఈనెల 16వ తేదీన శ్రీ కిరణ్‌సింగ్‌ఠాకూర్ అధ్యక్షతన సమావేశమై, అడ్‌హాక్ కమిటీని ఈ క్రిందివారితో పునర్నిర్మించినట్లు పత్రికా ప్రకటనలో చెప్పారు.

అధ్యక్షులు: శ్రీ నిమగడ్డ మాధవరావు; కార్యదర్శి: శ్రీ హన్స్‌కుమార్ జైస్వాల్; సభ్యులు: శ్రీయుతులు ఎస్. రామచంద్రర్, జితేంద్రసింగ్, ఎస్. విద్యాసాగర్, సి. అంజయ్య, ఎం.ఎ. బాదర్, నూకల సత్యనారాయణమూర్తి, ఎం.ఎస్. మూర్తి, జి. ఎం. అంజయ్య, కె. బాలయ్య, ఎం. బి. రామస్వామి, ఎం. రామరావు, జి. ఎస్. జయరామ్, కర్నలాల్‌గోప్.

పట్నాలో పరిశీలకాన్నిసమావేశంతీ వంగా వ్యతిరేకిస్తూ రాష్ట్రవిభజనే సుస్థిరపరిష్కారం కాగలదని తీర్మానించినట్లు ఆ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి తలపెట్టిన కొత్త పన్నులకు వ్యతిరేకంగా ఆందోళన జరపాలని ప్రజలకు అడ్‌హాక్ కమిటీ విజ్ఞప్తిచేసింది. సభ్యులను చేర్చించడానికి చేపట్టే కార్యక్రమాన్ని వచ్చే జనవరి ఆఖరులోగా పూర్తిచేయాలనికూడా నిర్ణయించారు.

యూనివర్సిటీ సిబ్బంది నాయకుల నిరాహారదీక్ష

హైదరాబాద్, డిసెంబర్ 19 (ఎ.ఎన్.ఎస్)

ఉస్మానియా యూనివర్సిటీ పి.టి.టి సభ్యుడు, యూనివర్సిటీ సిబ్బంది సంఘం అధ్యక్షుడు శ్రీ డి. సురేందర్‌రావు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎంపి నిన్నటి నుండి నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించారు. సంఘం కోర్కెల సాధనకై ఈ దీక్ష ప్రారంభించారు.

శనివారం నాడు ప్రకృతి వైద్యుల సభ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 19

విశాఖ జిల్లా పోరుడు ఆదర్శ బల్కోదాబాబే ఎన్న శనివారం నాడు ఇక్కడ ప్రకృతి వైద్యుల మహా సభకు ప్రారంభోత్సవం చేశారు ఇక్కడ అమీర్‌పేటలోని ప్రకృతి చికిత్సా కేంద్రంలో ప్రకృతి భవనం నిర్మాణానికి కూడా ఆయన ఇదే సందర్భంలో శంకుస్థాపన చేస్తారు.

జెనీవా సమావేశానికి రావడానికి ఇజ్రేల్ అంగీకారం

టెల్‌అవివ్, డిసెంబర్ 19 (పిటిఐ)

జనీవాలో జరిగే మధ్య పాశ్చ శాంతి మహాసభ ప్రారంభ సమావేశానికి ఇజ్రేల్ అంగీకరించినదని అమెరికా విదేశాంగ కార్యదర్శి శ్రీ హెన్రీకిసింజర్ ప్రకటించారు.

మహాసభలో చర్చనీయాంశాలు, పద్ధతుల గురించి సంపూర్ణమైన అంగీకారం కుదిరినదని కిసింజర్ చెప్పారు.

ఇజ్రేల్ విదేశాంగ మంత్రి అబ్బా ఇబాన్ ఈ వారాంతంలో జెనీవా రాగలరని ఆయన వెల్లడించారు.

పరంగల్‌లో పౌర హక్కుల సంఘం స్థాపన

వరంగల్, డిసెంబర్ 19

వరంగల్‌లో డాక్టర్ అహ్మద్ అలీ అధ్యక్షతన పౌరహక్కుల సంఘం ఏర్పడింది. డాక్టర్ వి. ఎల్. నరసింహారావు ఉపాధ్యక్షులు శ్రీ తోకల లక్ష్మారెడ్డి (అడ్వొకేట్) ప్రధాన కార్యదర్శి, శ్రీ ఎస్. శంకరయ్య (అడ్వొకేట్) శ్రీ ఎ. వి. సత్యనారాయణరావు (లెక్చరర్) కార్యదర్శులు.

జిల్లా పౌర హక్కుల మహాసభ జనవరి 20వ తేదీన ఇక్కడ జరపాలని కార్యవర్గ సమావేశంలో నిర్ణయించారు.

బీహార్ ఆర్డినెన్స్ ఓటుమీద విధాన పరిషత్ చైర్మన్ స్పష్టీకరణ

పాట్నా, డిసెంబర్ 19 (పి.టి.ఐ)

ఉభయ సభలు నిరాకరించినప్పుడు ఆర్డినెన్సును నిరాకరించడం అనే పద్ధతిదాని బీహార్ విధాన పరిషత్తు తాత్కాలిక అధ్యక్షుడు డాక్టర్ రామగోవిందసింగ్ నిన్న రూలింగ్ ఇచ్చారు. ప్రభుత్వం పతనమై పోయిందనడానికి కూడా అవ్కాశంలేదని ఆయన అన్నారు.

ఏదేని ఆర్డినెన్సును విధానసభ నిరాకరించినప్పుడు విధాన పరిషత్ కూడా ఏదీ పంపడం రాజ్యాంగంలోని 213వ అరికల ప్రకారం అవసరమని ఆయన అన్నారు. అసెంబ్లీ ఒక ఆర్డినెన్సును నిరాకరించినంత మాత్రాన ప్రభుత్వం పతనంకాదని అలాగే అయినట్టయితే రాజ్యాంగంలో 213వ అర్టికల్ ప్రయోజనం లేకుండా పోతుందని ఆయన అన్నారు.

డిసెంబర్ 11వ తేదీనాడు ప్రభుత్వం విద్యాసంస్థానంపై విధించిన కొన్ని ఆంక్షలు మళ్ళీ ఇప్పుడు మరోసారి విద్యాసంస్థ ప్రకటన తీర్మానాన్ని తీసుకురావలసిన అవసరం కూడా లేదని అన్నారు.

బర్మా కంపెనీ కేంద్ర ప్రభుత్వ స్వాధీనం

కలకత్తా, డిసెంబర్ 19 (పి. టి. ఐ.)

బర్మా ఆయిల్ కంపెనీ, ఇండియన్ స్టాండర్డ్ వాగన్స్ కంపెనీలను భారత ప్రభుత్వం నేడు స్వాధీనం చేసుకున్నది.

భారత పరిశ్రమల మంత్రిత్వశాఖ ఉప కార్యదర్శి శ్రీ సుజీతసి గుప్తు ఈ పరిశ్రమల కొరకు రిసీవర్‌గా నియమించారు. వీటిలో సుమారు 20వేల మంది పనివారున్నారు.

క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లో సవరణకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 19 (పి. టి. ఐ)

కనీస నేరాంతో మూడవ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లో లోకసభచేసిన సవరణలకు రాజ్యసభ నిన్న ఆమోదించింది.

మహారాష్ట్ర లారీలకు కర్నాటక ప్రాంతంలో పోలీసుల రక్షణ

బెల్గాం, డిసెంబర్ 19 (పి.టి.ఐ)

మహారాష్ట్ర ట్రాన్స్‌పోర్టు సిబ్బందికి చెందిన 65 లారీలకు మధ్య పోలీసు రక్షణ ఇక్కడినుండి పంపించారు. మహారాష్ట్ర సరిహద్దులోపల కర్నాటక ప్రాంతంలో లారీలు ఆగుతాయి. వారు దాడులను గుర్తుపట్టి వెంటనే తిరిగి వెళ్ళడానికి వీలుగా కర్నాటక పోలీసులు ఈ ఏర్పాటు చేశారు.

పటన్‌చెరు సమితిలో 61వేల రుణాల పంపిణీ

పటన్‌చెరు, డిసెంబర్ 19

పటన్‌చెరు సమితిలో ఇంతవరకు 61 వేల రూపాయల రుణాలను పంపిణీచేసినట్లు పి. డి. ఎ. శ్రీ తాపల్ ఇచ్చాలో తెలిపారు.

సమావేశంలో ఇటీవల జరిగిన సమితి విస్తరణాధికారులు, గ్రామాభివృద్ధి అధికారుల సమావేశంలో ఆయన ఈ విషయం తెలిపారు.

సంగారెడ్డి ఆర్.డి.ఓ. శ్రీ వి.ఎస్.ఆర్. ప్రసాద్ శాస్త్రి మాట్లాడుతూ ఈ నెలాఖరు వరకు రుణాలను వసూలుచేయాలని అన్నారు.

మూడు నెలలు దాటిన పాపలకు అమూల్
నుంచి ఒక ప్రముఖ నూతన ఆహారం
బాలఅమూల్
అధిక ప్రొటీన్ గల తేలికగా జీర్ణమయ్యే
ప్రథమ ఘన శిశు ఆహారం

మెదడు
మరియు శరీరముల
సంపూర్ణమైన
పెరుగుదల కోసం

3 నెలల నుంచీ, మీ పాప పాలతోపాటు ఘన ఆహారాలు కూడా తీసుకుంటూ ఉంటుంది. అన్నము మరియు ఆలు మరియు వగైరా మామూలు ఆహారాలలో పిండి ఎక్కువగా ఉంటుంది పాలలో మరి తగినంత ప్రొటీన్ వాటిలో ఉండదు. మొదటి రెండు సంవత్సరాలలో తగినంత మెదడు పెరుగుదల సక్రమమైన మేధస్సు మరియు శరీరపు పెరుగుదల నిశ్చయంగా జరుగుతుంది. బాలఅమూల్ పాలు మరియు పెక్టిన్ ప్రొటీన్లూ విటమిన్లు మరియు ఖనిజములు బాగాగల సంతులిత ఆహారం—మీ పాప మేధస్సు మరియు శరీర సంపూర్ణ పెరుగుదల నిశ్చయంగా కలుగజేయడానికి.

బాలఅమూల్ సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ నుంచి నిపుణుల సహాయంతో అమూల్ వారిచే సంవత్సరాల తరబడి పరిశోధన ఫలితంగా ఉత్పత్తి చేయబడింది. విజ్ఞాన శాస్త్రగల క్రిస్టియన్ మెడికల్ కాలేజీలో డాక్టర్లచే జరుపబడిన శిశు ఆహార పరీక్షలలో అద్భుత ఫలితాలను ఇచ్చింది.



బాలఅమూల్
—మేధస్సు మరియు శరీరపు
సంపూర్ణ పెరుగుదల కోసం
కైరా డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ లిమిటెడ్, ఆనంద్, గుజరాత్.



Printed by K. R. Pattabhiram B.A. for the Proprietors of The Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor and Publisher: K. R. Nandagopal, I.M.E.E. Editor: Gora Sastri.